



PRAJA PRASHNA

# ప్రజా ప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 164, పేజీలు - 08


సోమవారం, నవంబర్ 24, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD






# కలెక్టర్ల అసమర్థతకు పరాకాష్ట



- కోట్ల విలువైన ప్రభుత్వ భూమి 'లెటర్ గేమ్'లో కబ్జా!
- రెండేళ్లుగా కేవలం ఉత్తర ప్రత్యుత్తరాలు
- కూలిపోతున్న 'రెవెన్యూ' యంత్రాంగం విశ్వసనీయత!
- కోట్ల విలువ కలిగిన భూమి కబ్జా, రెండేళ్లుగా నిమ్మకు నీరెత్తిన 'రెవెన్యూ' యంత్రాంగం!
- మేడ్చల్ జిల్లాలో అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దం
- ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్న 'పావని' సంస్థ
- క్షేత్రస్థాయిలో కబ్జాదారులపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు... పదే పదే ఫిర్యాదులు
- పత్రికా కథనాలు అందినప్పటికీ, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం కలెక్టరేట్ పనితీరుపై తీవ్ర అనుమానాలను రేకెత్తిస్తోంది.

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని 'పావని' నిర్మాణ సంస్థ విచ్చలవిడిగా కబ్జా చేసి బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నా, జిల్లా కలెక్టర్ కార్యాలయం, మొత్తం రెవెన్యూ యంత్రాంగం మాత్రం 2023 డిసెంబర్ నుండి కేవలం 'లెటర్ గేమ్' ఆడటానికే పరిమితమైంది. ప్రభుత్వ ఆస్తుల రక్షణకు బదులు, చేష్టలుడిగి చూస్తూ కూర్చున్న అధికారుల తీరు కలెక్టర్ అసమర్థతకు పరాకాష్టగా నిలుస్తోంది. అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో, ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడంలో వైఫల్యం చెందిన ఉన్నతాధికారులు కబ్జాదారులకు కొమ్ముకాస్తున్నారా? లేక, ప్రభుత్వ యంత్రాంగంపై తమ పట్టును కోల్పోయారా? అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్న. పౌర సమాజం నుండి వచ్చిన ఘాటైన ఫిర్యాదులే దీనికి నిదర్శనం! ప్రజా ఆస్తిని కాపాడడంలో కలెక్టర్ కార్యాలయం వైఫల్యాన్ని, అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తున్న ఈ కోట్ల ప్రజా ఆస్తిపై 'పావని' కబ్జా సంచలన వార్త వివరాలు ఇక్కడ...**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జిల్లా రెవెన్యూ యంత్రాంగం యొక్క పచ్చి నిర్లక్ష్యం, బహుశా అంతర్గత అక్రమాలకు నిదర్శనంగా కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్న వైనం తాజాగా మరోసారి వెలుగులోకి వచ్చింది. బాచుపల్లి మండలం, నిజాంపేట గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 332 (74 ఎకరాల 12 గుంటలు) మరియు 334 (34 ఎకరాల 5 గుంటలు) లోని విలువైన ప్రభుత్వ స్థలాన్ని పావని నిర్మాణ సంస్థ నిస్సిగ్గుగా కబ్జా చేసి బహుళ అంతస్తుల నిర్మాణాలను చేపడుతున్నా, గత రెండేళ్లుగా (2023 డిసెంబర్ నుండి) అధికారులు మాత్రం కేవలం ఉత్తర ప్రత్యుత్తరాలతో కాలం వెళ్లదీయడంపై పౌరుల నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్నం బాబా గౌడ్ అనే సామాజిక కార్యకర్త ఈ అక్రమాలపై జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహసిల్దార్‌లకు సమగ్రమైన ఫిర్యాదు లేఖను అందజేయడం ఈ మొత్తం వ్యవహారంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతోంది.

## నిర్లక్ష్యానికి అద్దం పట్టిన కాలచక్రం:

ప్రభుత్వ భూమి కబ్జా అవుతున్న విషయంపై ఫిర్యాదులు, పత్రికా కథనాలు వెలువడినప్పటికీ, రెండేళ్ల కాలంలో అధికారులు తీసుకున్న చర్యలు సున్నా అని బాబా గౌడ్ తన లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు.

- **16/12/2023:** తొలి ఫిర్యాదు అందినప్పటికీ, అప్పటి తహసిల్దార్ కేవలం ఆర్డీఓకి డిమార్కేషన్ కొరకు లేఖ రాసి చేతులు దులుపుకున్నారు. ఆర్డీఓ కార్యాలయం నుండి ఎలాంటి చర్యలూ లేవు.
- **2024 అక్టోబర్:** మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నివేదికలు ఇచ్చినా, తహసిల్దార్ కలెక్టర్‌కు లేఖ రాశారు.
- **14/11/2024:** జిల్లా కలెక్టర్ డిమార్కేషన్ కొరకు సర్వే అసిస్టెంట్ డైరెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చినా, కలెక్టర్ ఆదేశాలను సైతం లెక్క చేయకుండా అసిస్టెంట్ డైరెక్టర్ ఇప్పటివరకు సర్వే చేయలేదు.
- **2025 ఏప్రిల్/సెప్టెంబర్:** తహసిల్దార్, కలెక్టర్ కార్యాలయం నుండి మళ్లీ మళ్లీ లేఖలు, ఆదేశాలు జారీ అయినా, క్షేత్రస్థాయిలో నిర్మాణాలను నిలిపివేయడం, సర్వే చేయడం వంటి కఠిన చర్యలు మాత్రం కరువయ్యాయి.

"గతంలో విధులు నిర్వర్తించిన తహసిల్దార్, ఆర్డీఓ, సర్వే అధికారులు, ముఖ్యంగా ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్‌లోని అధికారులు, పదే పదే ఫిర్యాదులు, ఆదేశాలు అందినప్పటికీ, క్షేత్రస్థాయిలో సర్వే చేసి నిర్మాణ పనులను నిలిపివేయడంలో పూర్తిగా విఫలమయ్యారు" అని బాబా గౌడ్ మండిపడ్డారు.




## పదుల కోట్ల ప్రజా ఆస్తిపై ప్రైవేటు ముద్ర!

సర్వే నంబర్లు 332, 334లలో మొత్తం 38 గుంటల (21+17 గుంటలు) ప్రభుత్వ భూమిని ప్రైవేటు సంస్థ భాజాప్తగా కబ్జా చేసి నిర్మాణాలు చేస్తుంటే, ప్రభుత్వ వ్యవస్థలు కేవలం 'లెటర్ గేమ్' ఆడటం వెనుక అధికారుల స్వార్థ ప్రయోజనాలు ఉన్నాయనడానికి ఇంతకంటే పెద్ద నిదర్శనం అవసరమా అని ఆయన ప్రశ్నించారు.

- హెచ్‌ఎండిఏ కు తనఖా: ఈ భూమిని నిర్మాణ సంస్థ హెచ్‌ఎండిఏ వారికి తనఖా (Mortgage) పెట్టినట్లు తెలుస్తుండటం ఈ వ్యవహారంలో అధికారుల అక్రమ భాగస్వామ్యంపై మరింత అనుమానాలు రేకెత్తిస్తోంది.
- వ్యవస్థపై అనుమానాలు: జిల్లా కలెక్టర్ , అడిషనల్ కలెక్టర్ , ఆర్డీఓ , తహసిల్దార్ , ల్యాండ్ రికార్డ్స్ అధికారులు, మండల సర్వేయర్... ఇంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉండి కూడా కోట్ల విలువైన ప్రజా ఆస్తిని కాపాడలేకపోవడం రెవెన్యూ పాలన వ్యవస్థపైనే పెను అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.




## తక్షణమే కూల్చండి... అధికారులపై విచారణ జరపండి!

- **పట్నం బాబా గౌడ్ తన లేఖలో జిల్లా కలెక్టర్ కి తక్షణమే జోక్యం చేసుకోవాలని, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కఠినంగా డిమాండ్ చేశారు.**
- **తక్షణ నిర్మాణ నిలిపివేత:** పావని నిర్మాణ సంస్థ చేపడుతున్న అక్రమ నిర్మాణంపై వెంటనే పనులను నిలిపివేయడానికి ఆదేశాలు ఇవ్వాలి.
- **అక్రమ నిర్మాణ కూల్చివేత:** కబ్జాకు గురైన 38 గుంటల ప్రభుత్వ భూమిని డిమార్కేషన్ ద్వారా నిర్ధారించి, అక్రమ నిర్మాణాన్ని చట్ట ప్రకారం కూల్చివేసి, ప్రభుత్వ ఆస్తిని స్వాధీనం చేసుకోవాలి.
- **అధికారులపై కఠిన విచారణ: 2023 నుండి 2025 నవంబర్ వరకు ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన గత తహసిల్దార్, ఆర్డీఓ, మరియు సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ తో సహా సంబంధిత అధికారులందరిపై కఠినమైన విచారణ జరిపి, వారి నిర్లక్ష్యానికి, బరితెగింపుకు తగిన చర్యలు తీసుకోవాలి.**

ఈ అత్యవసర చర్యలను వెంటనే అమలు చేసి, కోట్ల రూపాయల ప్రజా ఆస్తిని కాపాడాలని పౌరుడిగా డిమాండ్ చేస్తూ, ప్రభుత్వ ఆస్తుల రక్షణ కోరుకునే పట్నం బాబా గౌడ్ తన లేఖను ముగించారు.

ఈ అంశంపై జిల్లా కలెక్టర్ మరియు ఇతర ఉన్నతాధికారుల నుండి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి. కోట్లు విలువ చేసే ప్రజా ఆస్తిని కాపాడేందుకు చర్యలు తీసుకుంటారా లేక ఈ 'లెటర్ గేమ్' కొనసాగిస్తారా అనేది వేచి చూడాలి. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నా అధికారుల నిర్లక్ష్యానికి, తెర వెనుక జరిగిన చీకటి ఒప్పందం, అవినీతికి పాల్పడిన అధికారుల లంచాల బాగోతం పై మరో కథనం ద్వారా సమాజం దృష్టికి తీసుకురానుంది ప్రజా ప్రశ్న.



GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

From:
The District Collector,
Medchal-Malkajgiri District.

To,
The Assistant Director
Survey, Lands & Records
Medchal-Malkajgiri District.

Lr. No. LP/ 2245/2024, Dated: .09.2025-1

Sub:- Adverse News - Bachupally Mandal - Adverse News published in Prashna News local daily news paper "Prabhuthva Bhoomilo Pavani Papalu", dt.25.09.2025 - Sy No.332 & 334 - Nizampet Village - Report called for - Regarding.

[illegible]

Through the ref 2nd cited, a letter has been addressed to AD, Survey and Land Records and directed to conduct survey of the subject land and demarcate the boundaries and re-verify the patta land of Sy No.331 to an extent of Ac 04-34 gts which is abutting to the Government land of Sy Nos 332 & 334 and the report is awaited.

Through the ref 3rd cited, an adverse news was published in "Prashna News" local daily news paper with a caption - Prabhuthva Bhoomilo Pavani Papalu dt.25.09.2025 regarding the Pavani Constructions is illegally constructing the appartment in Government land Sy No.332, 334.

In view of the above, it is once again requested to conduct survey of the subject land and demarcate the boundaries to avoid further litigations in the Government Land.

Yours faithfully,
Spl Grade Dy Collector & Law Officer,
Medchal-Malkajgiri

ప్రస్తుతం ఉన్న కలెక్టర్ సర్వే నెంబర్ 332, 334 సర్వే చేసి ప్రభుత్వ భూమిని డిమార్కేషన్ చేయడానికి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ కు వ్రాసిన లేఖ

## ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీ లేయర్ విధానం

**- రిటైర్మెంట్ వేళ సీజేఐ బీఆర్ గవాయ్ కీలక వ్యాఖ్యలు**



2లో..

## ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు




2లో..

## మానవరూపంలోని దేవుడు శ్రీ సత్యసాయి

2లో..



# తెలంగాణ రైజింగ్ సమ్మిట్

## - ఫ్యూచర్ సిటీపై రేవంత్ ఆశలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాసేపట్లో ఫ్యూచర్ సిటీని సందర్శించనున్నారు. వచ్చే నెల 8,9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు సంబంధించిన ఏర్పాట్లపై ముఖ్యమంత్రి స్వయంగా సమీక్షించనున్నారు. అక్కడ ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన సూచలను అధికారులకు చేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల సందర్భంగా భారీగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల జరిగిన పార్ట్ నర్ షిప్ సమ్మిట్ కు భారీ స్పందన వచ్చింది. అక్కడ పదమూడున్నర లక్షల కోట్ల రూపాయల మేరకు ఒప్పందాలు జరిగాయి.



### పెట్టుబడులు అధికంగా..

ఇప్పుడు తెలంగాణలో జరిగే రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు అంతకు మించి పెట్టుబడులు రావాలని ప్రభుత్వం భావిస్తుంది. అందులోనూ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావవస్తుండటంతో గ్లోబల్ సమ్మిట్ ను విజయవంతం గా పూర్తి చేసి ఇతర రాష్ట్రాలకు దీటుగా నిలబడాలన్నది రేవంత్ రెడ్డి ఆలోచనగా ఉంది. అలాగే రెండేళ్ల తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి తో పాటు ప్రజా ప్రభుత్వంగా తాము తీసుకున్న నిర్ణయాలను ఈ సమ్మిట్ ద్వారా ప్రజలకు చేరవేయాలని నిర్ణయించారు. దీనివల్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కొంత అడ్వాంటేజీ అవుతుందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటూ పారిశ్రామిక విధానాలను కూడా ఈ గ్లోబల్ సమ్మిట్ ద్వారా ప్రపంచానికి తెలియజెప్పాలన్న ఉద్దేశ్యంలో ఉన్నారు.

### విజన్ డాక్యుమెంట్ ను..

అలాగే తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ ను కూడా ఆవిష్కరించనున్నారు. తమ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానంతో పాటు పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యతను ఇక్కడి నుంచి వివరించనున్నారు. అందులోనూ మరో నగరాన్ని ఈ వేదిక ద్వారా తీసుకెళ్లే ప్రయత్నమూ రేవంత్ చేస్తున్నారు. భారత్ ఫ్యూ చర్ సిటీ పేరిట తమ ఆలోచనలను ఈ వేదిక నుంచి రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లో దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నారు. పారిశ్రామికవేత్తలను ఆహ్వానించనున్నారు. ఇప్పటికే హైదరాబాద్ లోని అన్ని స్టార్ హెూటల్స్ లో రూమ్ లను వారి కోసం ముందస్తుగా బుక్ చేశారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సు తమ ఫ్యూచర్ ప్లాన్ ను వివరించి తెలంగాణకు అదనపు సొబగులు అద్దాలన్న ప్రయత్నంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు.

# హైదరాబాద్ భూములపై కొత్త ఈక్వేషన్లు

## - ఇకపై కొత్త జోన్లు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో సుమారు 9,292 ఎకరాల పారిశ్రామిక భూములను బహుళ వినియోగ జోన్‌లుగా మార్చడానికి ప్రభుత్వం అధికారికంగా అనుమతి ఇచ్చింది. ఇందులో 4,740 ఎకరాల ప్లాటెడ్ ప్రాంతం కూడా ఉంది. ఈ మార్పునకు సంబంధించి కొత్త విధానాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ జీవో జారీ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల లేదా దాని సమీపంలో ఉన్న పారిశ్రామిక భూములు ఇకపై మల్టీ యూజ్ జోన్లుగా ఉపయోగపడనున్నాయి. ఇప్పటివరకు పారిశ్రామిక అవసరాలు, వివిధ రంగాలకు చెందిన పరిశ్రమలు- వాటి అనుబంధ సంస్థల ఏర్పాటుకు మాత్రమే ఈ 9,292 ఎకరాల భూములను వినియోగిస్తూ వచ్చారు. ఇక వీటిని మల్టీ జోన్లుగా వినియోగించుకోవచ్చు. రెసిడెన్షియల్, కమర్షియల్ వంటివి ఆయా భూముల్లో ఏర్పాటు చేయవచ్చు.మల్టీ యూజ్ జోన్లుగా మార్చడానికి వన్ టైమ్ డెవలప్‌మెంట్ ఇంపాక్ట్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ప్లాట్ 80 అడుగుల కంటే తక్కువ రోడ్డును ఉన్నట్లయితే మార్కెట్ విలువలో 30 శాతం మొత్తాన్ని ఇంపాక్ట్ ఫీజును డీఐఎఫ్ వసూలు చేస్తారు. అదే ప్లాట్ 80 అడుగులు లేదా అంతకంటే ఎక్కువ రోడ్డును ఎదుర్కొంటే ఈ మొత్తం 50 శాతం వరకు పెరుగుతుంది. దరఖాస్తుదారులు ఐ-పాస్ లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేటప్పుడు మొత్తం ఫీజులో 20 శాతం ముందస్తుగా చెల్లించాలి. మిగిలిన 80 శాతం మొత్తాన్ని 45 రోజుల్లోగా రెండు వాయిదాలలో చెల్లించాల్సి ఉంటుంది. చెల్లింపులో జాప్యం జరిగితే- ఒక నెల గడువు తర్వాత నుండి ప్రతి నెలా ఒక శాతం జరిమానా విధిస్తారు. నిర్దేశిత సమయం మించిపోతే దరఖాస్తుదారు చెల్లించిన మొత్తం రద్దవుతుంది. మళ్లీ దరఖాస్తు చేసే అర్హత కూడా కోల్పోతారు.దాఖలైన దరఖాస్తులను తెలంగాణ పారిశ్రామిక కార్పొరేషన్ వారం రోజుల్లో ప్రాథమికంగా పరిశీలిస్తుంది. ఆ తర్వాత మరో ఏడు రోజుల్లోగా తుది ఆమోదాన్ని మంజూరు చేస్తుంది. ఈ విధానం జారీ అయిన ఆరు నెలల్లోపు అన్ని దరఖాస్తులు సమర్పించాలి. ఇది ఓ సన్‌సెట్ క్లాజ్‌గా పరిగణిస్తారు. దరఖాస్తుల ప్రాసెసింగ్, లేఅవుట్ సవరణలకు టీజీఐఐసీ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. ఈ కొత్త విధానం వల్ల హైదరాబాద్‌లో పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలకు కొత్త అవకాశాలను కల్పిస్తుందని అంచనాలు ఉన్నాయి. నాచారం ఐడీఏ, మల్లాపూర్, చర్లపల్లి, మౌలాలి, ఉప్పల్, కూకట్‌పల్లి, జీడిమెట్ల, జీడిమెట్ల ఎస్వీసీఐఈ, బాలానగర్, బాలానగర్ ఎస్వీసీఐఈ, సనత్ నగర్, మెదక్, కుషాయిగూడ, గాంధీనగర్, పటాన్‌చెరు, పాశామైలారం, రామచంద్రాపురం, కాటేదాన్, హయత్‌నగర్, చందూలాల్ బారాదరి వంటి పారిశ్రామిక ప్రాంతాలు ఈ జోన్ పరిధిలో ఉన్నాయి. గతంలో వాటికి కేటాయించిన ధరలు, తాజాగా సవరించిన రేట్లు ఈ జీవోలో పొందుపరిచారు.

# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమీ లేయర్ విధానం

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కుల ఆధారిత రిజర్వేషన్లలో అత్యంత కీలకమైన క్రీమీ లేయర్ అంశంపై భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో ఉప వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తన వంతు కృషి చేసిందని ఇక దీనిపై తదుపరి అడుగు వేయాల్సింది కేంద్ర ప్రభుత్వమేనని తేల్చి చెప్పారు. నేడు పదవీ విరమణ చేయనున్న ఆయన మీడియాతో ముచ్చటిస్తూ న్యాయవ్యవస్థ, కొలీజియం, తన భవిష్యత్ కార్యాచరణపై పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

### క్రీమీ లేయర్, రిజర్వేషన్లు

గతేడాది ఎస్సీ, ఎస్టీలలో ఉప వర్గీకరణకు అనుమతిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పులో జస్టిస్ బీఆర్ గవాయ్ భాగస్వామిగా ఉన్నారు. దేశంలో అత్యున్నత న్యాయపీఠాన్ని అధిరోహించిన రెండో దళిత న్యాయమూర్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ సందర్భంగా సమానత్వం అందరికీ చేరాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఉన్నత స్థానాలకు చేరిన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఇంకా రిజర్వేషన్ ఫలాలను పొందుతున్నారని దీనివల్ల ఆయా వర్గాల్లోని నిజమైన నిరుపేదలకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. రిజర్వేషన్ల ప్రయోజనం అట్టడుగు వర్గాలకు చేరాలంటే క్రీమీ లేయర్‌ను గుర్తించి వారిని మినహాయించేలా కేంద్ర ప్రభుత్వం ఒక విధానాన్ని రూపొందించాలని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అప్పుడే నిజమైన సమానత్వం సాధ్యమవుతుందని, ఈ విషయంలో న్యాయవ్యవస్థ తన పని చేసిందని ఇప్పుడు బంతి ప్రభుత్వం కోర్టులో ఉందని పేర్కొన్నారు.

### బంధుప్రీతి ఆరోపణలపై సమాధానం

న్యాయమూర్తుల నియామకానికి సంబంధించిన కొలీజియం వ్యవస్థలో బంధుప్రీతి ఉందన్న విమర్శలను సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తీవ్రంగా ఖండించారు. కొలీజియం ముందు వచ్చే పేర్లలో న్యాయమూర్తుల బంధువుల పేర్లు 10 శాతం కూడా ఉండవని తెలిపారు. కేవలం ఒక జడ్జికి బంధువు అయినంత మాత్రాన అర్హత ఉన్న వారిని పక్కన పెట్టలేం కదా అని ప్రశ్నించారు. మెరిట్ ఉన్నవారికి అవకాశం దక్కాల్సిందేనని స్పష్టం చేశారు.

### ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉంటేనే స్వతంత్రమా?

న్యాయవ్యవస్థ స్వయంప్రతిపత్తి గురించి మాట్లాడిన జస్టిస్ బీఆర్ గవాయ్ కేవలం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పులు ఇస్తేనే ఒక న్యాయమూర్తి స్వతంత్రంగా వ్యవహరిస్తున్నట్లు కాదని వెల్లడించారు. అది ఒక తప్పుడు భావన అని అభిప్రాయం వ్యక్తం చేశారు. న్యాయమూర్తుల బదిలీలు కేవలం పరిపాలనాపరమైన కారణాలతోనే జరుగుతాయని వివరించారు.

### షూ విసిరిన వ్యక్తిని క్షమించా

ఇటీవల సుప్రీంకోర్టు హాల్లో విచారణ జరుగుతుండగా ఒక న్యాయవాది తనపైకి షూ విసిరన ఘటనను ఈ సందర్భంగా సీజేఐ గవాయ్ గుర్తు చేసుకున్నారు.

క్షమించడం తనకు సహజంగా అలవడిన గుణమని అందుకే ఆ క్షణమే అతడిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.



### భవిష్యత్ ప్రణాళిక

సీజేఐగా పదవీ విరమణ చేసిన తర్వాత తాను విశ్రాంతి తీసుకుంటానని జస్టిస్ బీఆర్ గవాయ్ తెలిపారు. ఆదివాసీల అభ్యున్నతి కోసం సామాజిక సేవ చేస్తానని వెల్లడించారు. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం ఇచ్చే ఏ పదవినీ స్వీకరించనని ఆయన స్పష్టంగా ప్రకటించారు. జస్టిస్ గవాయ్ పదవీ విరమణ తర్వాత తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు.

# పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

## - సీఎం చంద్రబాబుపై ఘాటు విమర్శలు చేసిన జగన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, వారి బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రికార్డు స్థాయిలో పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం కనీసం కన్నెత్తి చూడటం లేదని, ఇది చంద్రబాబు దుర్మార్గ పాలనకు నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తమ పంటలను తామే ట్రాక్టర్లతో దున్నేసుకునే దయనీయ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జగన్ ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. "చంద్రబాబు గారూ, మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటి మీద చొక్కా కూడా లేకుండా చేసి, ఇప్పుడు మళ్లీ వారి కాలర్ ఎగరేసేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటు. రైతుల కష్టాలు, కన్నీళ్లు కనిపించకుండా చేసేందుకే 'రైతన్నా.. మీకోసం' పేరుతో డైవర్షన్ పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు. గత 18 నెలల కాలంలో మీరు రైతుల కోసం ఎక్కడ, ఎప్పుడు నిలబడ్డారో చెప్పాలి" అని జగన్ నిలదీశారు.ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందంటూ జగన్ తీవ్రంగా స్పందించారు. "మీరు తిరగడానికి మూడు విమానాలు, ఆరు హెలికాప్టర్లు, మీ విదేశీ పర్యటనలు, రాజకీయ కక్ష సాధింపు కేసుల కోసం లాయర్లకు, మీ పబ్లిసిటీ పిచ్చికి, మీకు డప్పు కొట్టే ఎల్లో మీడియాకు కోట్లాది రూపాయలు తగలేస్తున్నారు గానీ, రైతులను ఆదుకోవడానికి మాత్రం మీకు మనసు రావడం లేదు" అని ఆయన ఆరోపించారు. పది వేల మందితో టెలికాన్ఫరెన్స్ పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదని, పది మంది కలెక్టర్లకు ఫోన్ చేసి ధరల స్థిరీకరణకు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని ఎందుకు ఆదేశించలేకపోయారని ప్రశ్నించారు. ధాన్యం, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తితో పాటు గతంలో కందులు, మినుములు, మిర్చి, పొగాకు, ఉల్లి, మామిడి వంటి పంటల ధరలు దారుణంగా పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని జగన్ విమర్శించారు. "ఈ 18 నెలల్లో 16 సార్లు ప్రకృతి విపత్తులు వస్తే ఒక్కసారైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? రైతుల పక్షాన మేము పోరాడితే మాపై ఎదురుదాడి చేస్తూ, అన్యాయంగా కేసులు పెడుతున్నారు. మిర్చి, మామిడి రైతుల విషయంలో చేసిన హడావుడి ప్రకటనలు ఆచరణలో ఏమయ్యాయి?" అని ధ్వజమెత్తారు.తమ ప్రభుత్వ హయాంలో రైతులకు కల్పించిన భద్రత, భరోసాలను ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని జగన్ ఆరోపించారు. "ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఎప్పుడిస్తారు? ఎన్నికల్లో 'అన్నదాతా సుఖీభవ' కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి, రెండేళ్లకు ఇచ్చింది కేవలం రూ.10 వేలు మాత్రమే. ఆర్బీకేలు, ఇ-క్రాప్, పొలం వద్దే పంట కొనుగోలు వంటి వ్యవస్థలన్నీ నాశనం చేశారు. రైతులు ఎరువుల కోసం బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించే దుస్థితికి తెచ్చారు" అని జగన్ విమర్శించారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ మోసాలను, వంచనను, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, చంద్రబాబు కాలర్‌తో పాటు ఆయన పార్టీ నేతల కాలర్‌ను పట్టుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని జగన్ తీవ్రంగా హెచ్చరించారు.

# ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు

## - సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని కేవలం ప్రవచించడమే కాకుండా, ఆచరణలో చూపి ప్రభుత్వాలతో పోటీపడి ప్రజలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించిన మహనీయుడు శ్రీ సత్యసాయి బాబా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పేదలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను, ప్రాణం నిలిపే వైద్య సేవలను అందించి ప్రజల హృదయాల్లో భగవంతుడిగా నిలిచిపోయారని ఆయన అన్నారు. పుట్టపర్తిలో ఆదివారం జరిగిన శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబా శత జయంతి వేడుకల్లో పాలుపంచుకోవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని తెలిపారు. సత్యసాయి జన్మించి నడయాడిన ఈ నేల ఎంతో పవిత్రమైనదని, ప్రపంచ నలుమూలల నుంచి ప్రముఖులు ఈ వేడుకలకు హాజరుకావడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



చంద్రబాబు, త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ప్రజలలోనే భగవంతుడిని చూసి, ప్రేమతో వారిని గెలుచుకున్న గొప్ప వ్యక్తి సత్యసాయి అని రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన నిస్వార్థ సేవలే ఆయన్ను దైవంగా పూజించేలా చేశాయని అన్నారు. బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి కోట్లాది మందిలో నేటికీ సజీవంగా ఉందని చెప్పారు. "ప్రేమతో ఏదైనా సాధించవచ్చని బాబా నిరూపించారు. ఆయన ఆత్మ మనందరిలోనూ ఉంది. మీ అందరిలోనూ ఆ స్ఫూర్తి కనిపిస్తోంది" అని ఆయన సభికులను ఉద్దేశించి అన్నారు. సత్యసాయి ట్రస్ట్ సేవలు కేవలం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా తమిళనాడు, కర్ణాటకతో పాటు ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో విస్తరించడం అభినందనీయమని సీఎం పేర్కొన్నారు. విద్య, వైద్యం, తాగునీరు వంటి కీలక రంగాల్లో ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రత్యేకించి, ఉమ్మడి పాలమూరు (మహబూబ్‌నగర్) జిల్లాలో తీవ్రమైన తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణలో ట్రస్ట్ సేవా కార్యక్రమాల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఈ వేదికగా ఆయన కీలక ప్రకటన చేశారు.

# మానవరూపంలోని దేవుడు శ్రీ సత్యసాయి



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా అలరారుతున్న పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 18న బాబా రథోత్సవంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. శతజయంతి వేడుకలతో ముగుస్తాయి. శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ శ్రీ సత్యసాయి బాబా సేవలను వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నానని అన్నారు. సత్యసాయి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాబా ఇక్కడికి రప్పించారని వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నానని తెలిపారు. వసుధైక కుటుంబం భారతీయులకు మూలం సత్యసాయి బోధనల ద్వారా దాన్ని నిలబెట్టుకుందామన్నారు."1926 నవంబర్ 23వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి ఈ పుణ్యభూమిలో ఒకలక్ష్యం కోసం అవతరించారు. ఈ పవిత్ర నేలపై 86 ఏళ్లు తన జీవనప్రమాణాన్ని సాగించి భగవాన్ సాయి సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించారు. జ్ఞానాన్ని బోధించి సన్మార్గం చూపించారు. సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తి మార్గంతో కోట్ల మంది జీవితాలను ప్రభావితం చేశారు. 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవ చింతన కలిగిన వ్యక్తిగా వ్యవహరించేవారు. 1940 మే 23న సత్యసాయి వయసు 14 ఏళ్లు అప్పుడే ఆయన సత్యనారాయణరాజుగా ఉన్న పూర్వాసన నామాన్ని వదలుకుని సత్యసాయిగా సాక్షాత్కరించారు" అని సీఎం చంద్రబాబు అన్నారు."దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారు. శ్రీ సతస్యాయి ఈ పుణ్యభూమిని ఎంచుకున్నారు. చిత్రావతి నది ఒడ్డున పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్వానికి నిలయంగా మార్చారు. మావన రూపంలో మనం చూసిన దైవమే సత్యసాయి బాబా, బాబా శత జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవడం అందరి అదృష్టం. లవ్ ఆల్, సర్వ్ ఆల్వ్..హెల్ప్ ఎవర్, హర్ట నెవర్ అని సత్యసాయి బోధించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా సిద్ధాంతాలతో నూతన అధ్యాయం ప్రారంభించారు. 1960లో బాబా స్థాపించిన సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం వచ్చింది. విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని కోరుకున్నారు. భగవాన్ మనోదర్శనం ద్వారా దేశ విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారు.ఎవరూ పిలవకున్నా వారంతట వారే వచ్చి బాబా సిద్ధాంతాన్ని పాటించారు. డబ్బు, పేరు, పదవి ఉన్నా ఎక్కడా లేని ప్రశాంతత పుట్టపర్తిలో అందుకున్నారు. ఆయన లేకపోయినా ఆయన నింపిన స్ఫూర్తి ఉంది. ప్రశాంతి నిలయం ఒక ఎనర్జీ సెంటర్. శతజయంతితో పాటు ఈ రోజు మరో విశిష్టత ఉంది. ఈ ప్రశాంతి నిలయం నిర్మించి నేటికి 75 ఏళ్లు. ఆధ్యాత్మిక సంబరాలకు ఈ నిలయం వేదికైంది. భక్తుల బాధలకు, కష్టాలకు పరిష్కారం చూపే నిలయంగా మారింది. మానవ సేవే మాధవ సేవగా భావించే బాబా, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా సేవలు మరింత విస్తరించారు" అని సీఎం చంద్రబాబు తెలిపారు.విద్య నుంచి వైద్యం వరకూ, తాగునీటి నుంచి మానసిక సంతృప్తి వరకూ అందరికీ దక్కేలా చేశారు. దేశ విదేశాల్లో ట్రస్టు ద్వారా సేవలందించారు. 102 సత్యాసాయి పాఠశాలల్లో 60 వేలమంది విద్యార్థులు చదవుకుంటున్నారు. వారికి ఉచిత విద్య అందిస్తున్నారు. ట్రస్ట్ ఆస్పత్రుల ద్వారా 3 వేల మందికి ప్రతిరోజూ వైద్య సేవలు అందిస్తున్నారు. దాహార్తిని తీర్చడానికి రూ.550 కోట్లతో ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 16 వందల గ్రామాల్లో 30 లక్షల మందికి పైగా నీరు అందిస్తున్నారు. చెన్నై డ్రికింగ్ మోడరేజేషన్ కు రూ.250 కోట్లు ఖర్చు పెట్టారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాలు, 2 వేల కేంద్రాల్లో విస్తరించింది. సత్యసాయి ఇంటర్నేషన్ ఆర్గనేజేషన్ 10 జోన్లుగా ప్రపంచ దేశాల్లో సాయి సిద్ధాంతాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోంది" సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.చాలా గర్వపడుతున్నా సత్యసాయికి ఈ రోజు 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉన్నారు. ఆయన సేవలను వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నా. సత్యసాయి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాబా ఇక్కడికి రప్పించారు. వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నా. వసుధైక కుటుంబం భారతీయులకు మూలం. సత్యసాయి బోధనల ద్వారా దాన్ని నిలబెట్టుకుందాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# స్పీకర్ అనర్హత నోటీసులు

## - గడువు కోరిన ఎమ్మెల్యే దానం నాగేందర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్, తనకు స్పీకర్ పంపిన అనర్హత నోటీసులపై స్పందించేందుకు మరికొంత గడువు కావాలని కోరారు. ఈ మేరకు ఆయన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు లేఖ రాశారు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నాగేందర్, ఎన్నికల్లో తమ పార్టీ తరఫున గెలిచి, కాంగ్రెస్‌లో చేరారంటూ బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్ మేరకు స్పీకర్ ఆయనకు నోటీసులు జారీ చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి, 2024లో కాంగ్రెస్‌లోకి వెళ్లిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. వీరిలో 8 మంది ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, కృష్ణ మోహన్ రెడ్డి, జి. మహిపాల్ రెడ్డి, టి. ప్రకాశ్ గౌడ్, సంజయ్ కుమార్, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తెల్లం వెంకటరావుల పిటిషన్లపై స్పీకర్ ఇప్పటికే ఇరుపక్షాల వాదనలు విని తీర్పును రిజర్వ్‌లో పెట్టారు. తాజాగా దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు నవంబర్ 20న స్పీకర్ మూడోసారి నోటీసులు జారీ చేసి, నవంబర్ 23లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించారు. అయితే, కడియం శ్రీహరి తర్వాత ఇప్పుడు దానం నాగేందర్ కూడా గడువు కోరారు. తాము పార్టీ మారలేదని, నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశామని ఈ ఎమ్మెల్యేలు వాదిస్తున్నారు. కానీ, నాగేందర్ కాంగ్రెస్ టికెట్‌పై సికింద్రాబాద్ నుంచి లోక్‌సభకు పోటీ చేసిన విషయాన్ని, తన కుమార్తె కావ్య తరఫున కడియం శ్రీహరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రచారం చేసిన విషయాన్ని బీఆర్ఎస్ స్పీకర్ దృష్టికి తీసుకెళ్లింది.

# చరిత్ర సృష్టించిన భారత మహిళలు

## - తొలి అంధుల టీ20 ప్రపంచకప్ కైవసం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత మహిళల అంధుల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. మొట్టమొదటిసారిగా నిర్వహించిన మహిళల అంధుల టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుని సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కొలంబో వేదికగా జరిగిన ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి విశ్వవిజేతగా నిలిచింది. టోర్నమెంట్ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన భారత జట్టు, ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా టైటిల్‌ను ముద్దాడింది. ఫైనల్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. భారత బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు నేపాల్ బ్యాటర్లు తడబడ్డారు. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి నేపాల్ జట్టు 114 పరుగులు మాత్రమే చేయగలిగింది. అనంతరం 115 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు, కేవలం 12.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఖులా షరీర్ 27 బంతుల్లో 4 ఫోర్లతో అజేయంగా 44 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. నవంబర్ 11న ఢిల్లీలో ప్రారంభమైన ఈ టోర్నీలో భారత్, నేపాల్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, శ్రీలంక, అమెరికా జట్లు పాల్గొన్నాయి. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై 9 వికెట్ల తేడాతో గెలిచి భారత్ ఫైనల్‌కు చేరింది. ఈ చారిత్రక విజయం దేశంలో అంధుల క్రికెట్‌కు మరింత గుర్తింపు, ప్రోత్సాహం లభించడానికి మార్గం సుగమం చేస్తుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు.

## బహ్రెయిన్ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు..!

ఈ మధ్యకాలంలో బాంబు బెదిరింపు మెయిల్‌ల ఘటనలు పెరిగిపోతున్నాయి. తాజాగా బహ్రెయిన్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. ఇవాళ (ఆదివారం) తెల్లవారుజామున 3 గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు ఈ మెయిల్ పంపించారు. దాంతో అప్రమత్తమైన అధికారులు ఆ విమానాన్ని ముంబైకి దారి మళ్లించారు. అక్కడ అధికారులు తనిఖీలు చేసి అందులో బాంబులేదని తేల్చారు. దాంతో విమానాన్ని తిరిగి హైదరాబాద్‌కు పంపించారు. బెదిరింపు మెయిల్ రావడంతో విమానంలో ఉన్న 154 మంది ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. ఆ తర్వాత బాంబు లేదని తేల్చడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## కేటీఆర్, హరీశ్‌రావు సమక్షంలో రేపు బీఆర్ఎస్ బీసీ ముఖ్య నేతల సమావేశం.. తలసాని వెల్లడి



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. బీసీ సంఘాలు, రాజకీయ పార్టీల ఒత్తిడి తర్వాత డెడికేటెడ్ కమిషన్‌ను వేశారని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో దాసోజు శ్రవణ్‌తో కలిసి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇంకా ప్రజలకు అందుబాటులో ఉంచలేదని పేర్కొన్నారు. ఇంతలోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హడావుడిగా జీవో ఇచ్చారని చెప్పారు. ఆ జీవో చెల్లదని బీఆర్ఎస్ నాయకులు చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. తీరా చూస్తే ఆ జీవోను హైకోర్టు కొట్టివేసిందని తెలిపారు. ఇప్పుడు పంచాయతీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ఇచ్చిన జీవో నిలబడుతుందా అని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు. కేటీఆర్, హరీశ్‌రావు సమక్షంలో రేపు బీఆర్ఎస్ బీసీ ముఖ్య నేతల సమావేశం కానున్నారని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇస్తేనే స్థానిక సంస్థల ఎన్నికలకు ఒప్పుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పార్టీ గుర్తులు లేకుండా సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని.. అలాంటి ఈ ఎన్నికల్లో పార్టీపరంగా రిజర్వేషన్లు ఇస్తామని అంటున్నారని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ మేధావులు, ప్రజాసంఘాలతో కలిసి జిల్లాల్లో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. 75 ఏండ్ల తర్వాత కూడా బీసీలు ఇంకా భిక్షమెత్తుకోవాలా అని నిలదీశారు. నూటికి 50 శాతానికి పైగా జనం ఉన్న బీసీలు ఉద్యమం చేస్తారని వెల్లడించారు. బీసీల భవిష్యత్ కార్యాచరణను రేపు ప్రకటిస్తామని తెలిపారు.

# పెరుగుతో బోలెడు లాభాలు

## - కానీ సరైన సమయంలో తింటేనే



పెరుగు (యోగర్ట్) ఆరోగ్యానికి ఎంతో మంచిదని అందరికీ తెలుసు. కానీ, ఆ ప్రయోజనాలు పూర్తిస్థాయిలో పొందాలంటే దానిని సరైన సమయంలో తినడం చాలా ముఖ్యమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణశక్తి మెరుగుపడాలన్నా, బరువు అదుపులో ఉండాలన్నా, ఎముకలు దృఢంగా మారాలన్నా.. పెరుగు తినే సమయం కీలక పాత్ర పోషిస్తుంది.

### జీర్ణశక్తి, ప్రోబయోటిక్స్ కోసం.!

పెరుగులో ఉండే లాక్టోబాసిలస్ వంటి మంచి బ్యాక్టీరియా (ప్రోబయోటిక్స్) పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ ప్రయోజనాలు అందాలంటే పెరుగును భోజనానికి అరగంట ముందుగానీ, భోజనంతో పాటుగానీ తీసుకోవాలి. ఈ సమయంలో కడుపులో ఆమ్లత్వం తక్కువగా ఉండటం వల్ల ప్రోబయోటిక్స్ సులభంగా పేగులకు చేరుకుంటాయి. భోజనం తర్వాత తింటే, పెరిగిన ఆమ్లాల కారణంగా ఈ మంచి బ్యాక్టీరియా నశించిపోయే ప్రమాదం ఉంది.

### బరువు తగ్గడానికి.!

బరువు తగ్గాలనుకునే వారికి పెరుగు చక్కటి ఆహారం. దీనిలోని ప్రొటీన్లు, కాల్షియం కడుపు నిండిన అనుభూతిని కలిగించి, ఎక్కువగా తినకుండా నియంత్రిస్తాయి. భోజనాల మధ్య స్నాక్‌గా తీసుకుంటే అనవసరమైన చిరుతిళ్లు తినకుండా ఉండవచ్చు. అలాగే, చక్కెర ఎక్కువగా ఉండే ఫ్లేవర్డ్ యోగర్ట్‌లకు బదులుగా, సహజమైన లేదా గ్రీక్ యోగర్ట్ ఎంచుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి.

### బలమైన ఎముకల కోసం.!

పెరుగులో ఉండే కాల్షియం, విటమిన్ డి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. రోజూ ఒకే సమయంలో, ముఖ్యంగా వ్యాయామం చేసిన తర్వాత పెరుగు తినడం వల్ల ఎముకల నిర్మాణం మెరుగుపడుతుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. మొత్తంమీద, పెరుగును ఏ సమయంలో తింటున్నామనే దానిపై దాని ప్రయోజనాలు ఆధారపడి ఉంటాయి. సరైన రకం పెరుగును (చక్కెర లేనిది) ఎంచుకుని, మీ ఆరోగ్య లక్ష్యాలకు అనుగుణంగా సరైన సమయంలో తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు.

## బీసీలకు ఉన్న రిజర్వేషన్లు రాకుండా రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారు: దాసోజు శ్రవణ్



బీసీలకు ఉన్న రిజర్వేషన్లు కూడా రాకుండా సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ విమర్శించారు. 9వ షెడ్యూల్‌లో చేర్చకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అసాధ్యమని అన్నారు. ట్రిపుల్ టెస్ట్ పూర్తి చేయకుండా రాష్ట్రాలు రిజర్వేషన్లు పెంచలేవని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు స్పష్టంగా ఉన్నా కాంగ్రెస్ మోసం చేస్తున్నారని దాసోజు శ్రవణ్ తెలిపారు. డెడికేటెడ్ కమిషన్ బదులు ప్లానింగ్ శాఖ ద్వారా కులగణన చేశారని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఈ కులగణన చెల్లదని చెప్పారు. రాజకీయంగా బీసీల వెనుకబాటుతనాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. బీసీల వర్గీకరణ చేయకుండా ప్రభుత్వం జీవో ఇచ్చిందని అన్నారు. సుప్రీంకోర్టు చెప్పిన రెండో టెస్ట్ కాంగ్రెస్ సర్కార్ ఫెయిలైందని చెప్పారు. గవర్నర్, రాష్ట్రపతి దగ్గర బిల్లులు ఉండగా జీవోలు తెచ్చారని తెలిపారు. ఏదో రకంగా సాధిస్తారేమో అని బీఆర్ఎస్ కూడా మద్దతు పలికిందని అన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో కనీసం ప్రైవేటు బిల్లు కూడా పెట్టలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో సర్వేలో బీసీలు 51 శాతం ఉన్నారని తేలిందని అన్నారు. రేవంత్ సర్కార్ చేయించిన సర్వేలో 46 శాతానికే పరిమితం చేశారని తెలిపారు. పంచాయతీ ఎన్నిలకు ఇచ్చిన ఈ జీవో ఎక్కడా నిలబడదని అన్నారు. జీవోల ద్వారా ఎస్సీ, ఎస్టీలు.. బీసీల మధ్య ఘర్షణ పెట్టే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ట్రిపుల్ టెస్ట్ పూర్తి చేయకుండా బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు కూడా అసాధ్యమని దాసోజు శ్రవణ్ అన్నారు. గుజరాత్, మహారాష్ట్ర, బిహార్, కర్ణాటక బీసీ కోటా పెంపును కోర్టులు కొట్టేశాయని తెలిపారు. అయినా కూడా రేవంత్ రెడ్డి అదే పద్ధతిలో జీవోలు ఇస్తున్నాడని పేర్కొన్నారు.

## వితంతువులను శుభ కార్యక్రమాల్లో దూరం పెట్టడం సాంఘిక దురాచారం : మంత్రి జూపల్లి

కొల్లాపూర్ : వితంతువును శుభ కార్యక్రమాల్లో దూరంపెట్టడం సాంఘిక దురాచారామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సాంఘిక దురాచారాన్ని ఇంకా కొనసాగించడం సరైనది కాదని హితవు పలికారు. కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లిలో ఆదివారం ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేసేందుకు మంత్రి వెళ్లారు. భర్తను కోల్పోయిన లక్ష్మీదేవమ్మ కుమారుడు రాముడి పేరుతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించారు. అయితే కోడలు గర్భిణీ కావడంతో పూజ కార్యక్రమాల్లో పాల్గొనలేదు. లక్ష్మీదేవమ్మతో భూమిపూజ చేయాలని మంత్రి కోరగా స్థానికులు ఆమె వితంతువని, భూమి పూజ చేయరాదని మంత్రికి సూచించారు. ఈ సందర్భంగా మంత్రి అభ్యంతరం వ్యక్తం చేస్తూ వితంతువులను శుభ కార్యక్రమాల్లో దూరం పెట్టడం సాంఘిక దురాచారమని అన్నారు. భర్తను కోల్పోయి మానసిక వేదనకు గురవుతున్న స్త్రీలను శుభకార్యాలకు దూరంగా పెట్టడం, నోములు వ్రతాలకు బహిష్కరించడం అమానవీయమని పేర్కొన్నారు. దురాచారాలే స్త్రీల ఆర్థిక, మానసిక పెరుగుదలకు అడ్డంకిగా మారాయని, పురోగమిస్తున్న సమాజంలో ఇలాంటి వివక్ష సరికాదని అన్నారు. వివక్ష, సాంఘిక దురాచారాలు, మూఢ నమ్మకాల వంటివి దూరం చేసేందుకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం బేస్‌మెంట్ నిర్మాణానికి ముందుగా సొంతంగా నిధులు సమకూర్చుకునే స్థోమత లేకపోవడంతో, మహిళా సంఘాల ద్వారా రూ.లక్షా రుణం మంజూరు చేయాలని సెర్ప్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు ఇమ్మిడిశెట్టి వెంకట స్వామి, నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి మహిళ దుర్మరణం.. తల్లిదండ్రులకు గాయాలు



హైదరాబాద్‌లోని అమీర్‌పేట పరిధిలోగల మధురానగర్‌లో గ్యాస్ సిలిండర్ పేలి ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. మధ్యాహ్నం సమయంలో సిలిండర్ నుంచి గ్యాస్ లీకై ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో సోనూ బాయి అనే 40 ఏళ్ల మహిళ తీవ్రంగా గాయపడి మృతిచెందారు. ఆమె పేరెంట్స్ గోపాల్ సింగ్, లలిత బాయికి స్వల్ప గాయాలయ్యాయి. మధురానగర్‌లోని ఓ భవనం మొదటి అంతస్తులో ఈ సిలిండర్ పేలుడు సంభవించింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని సిలిండర్ నుంచి వస్తున్న మంటలను ఆర్పేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## స్కూల్ గ్రౌండ్‌లో బాలికపై అత్యాచారం.. ఆ తర్వాత ఇంజెక్షన్ ఇచ్చిన వ్యక్తి



అహ్మదాబాద్: ఒక వ్యక్తి స్కూల్ బాలికను లైంగికంగా వేధించాడు. స్కూల్ గ్రౌండ్‌లో ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఆ బాలిక చేతికి ఏదో ఇంజెక్షన్ చేశాడు. బాధిత బాలిక ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గుజరాత్‌లోని మెహసానా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. విజాపూర్‌కు చెందిన ఏడేళ్ల బాలిక రెండో తరగతి చదువుతున్నది. కాగా, నవంబర్ 19న స్కూల్ వెనుక ఉన్న గార్డెన్‌లోకి ఆ బాలికను ఒక వ్యక్తి తీసుకెళ్లాడు. ఆమెను అనుచితంగా తాకాడు. నవంబర్ 20న అదే వ్యక్తి స్కూల్ గ్రౌండ్‌లో ఆ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఆ తర్వాత ఆమె కుడి చేతికి ఏదో ఇంజెక్షన్ ఇచ్చాడు. ఈ విషయం ఎవరికీ చెప్పవద్దని అతడు బెదిరించాడు. మరోవైపు బాధిత బాలిక జరిగిన విషయాన్ని తన తల్లిదండ్రులకు చెప్పింది. ఆమె కడుపు నొప్పితో బాధపడటంతో ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. బాలిక తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో గుర్తు తెలియని వ్యక్తిపై పోక్సో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితుడ్ని గుర్తించేందుకు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. బాలికకు అతడు ఏ ఇంజెక్షన్ ఇచ్చాడు అన్నది వైద్య నివేదిక ద్వారా తెలుస్తుందని చెప్పారు.

## నేనేమైనా పాకిస్థాన్ నుంచి వచ్చానా.. నా పత్తి ఎందుకు కొనట్లేదు.. భువనగిరి రైతు ఆవేదన

కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యంతో అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఆరుగాలం శ్రమించి పంటను పండించడం ఒకెత్తయితే.. ఆ పంటను అమ్ముకోవడం మరో ఎత్తవుతుంది. ప్రభుత్వం పంటలు కొనుగోలు చేయకపోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్ల రేపాక గ్రామానికి చెందిన రైతు జహంగీర్ తన పత్తి పంటను అమ్ముకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడ్డాడు. అధికారుల కాళ్లు పట్టుకున్నా కనికరించకపోవడంతో కన్నీటి పర్యంతమయ్యాడు. నేనేమైనా దొంగనా? పాకిస్థాన్ నుంచి వచ్చానా? నా పంట ఎందుకు కొనడం లేదని ఆవేదన చెందాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.' రెడ్ల రేపాక నుంచి మోత్కూర్‌లోని ఓ కంపెనీకి రెండు ట్రాక్టర్లలో పత్తిని తీసుకుపోయాను. అక్కడికి వెళ్లిన తర్వాత నీ పత్తి అవసరమే రాదు.. నీ పత్తి పనికిరాదు అని చెప్పారు. వాళ్ల కాళ్లను పట్టుకుని బతిమిలాడితే తెలిసిందేంటంటే.. మ్యాచర్ వేసే వాడికి రెండు వేలు అడుగుతున్నారు. లోపలికి వెళ్లిన తర్వాత రెండున్నర క్వింటాళ్ల పత్తిని కట్ చేసుకుంటున్నారు. నాకు అయిన పత్తి 28 క్వింటాళ్లు అయితే.. రెండున్నర క్వింటాళ్ల పత్తిని కట్ చేస్తున్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వమా.. అడుక్కు తినే ప్రభుత్వమా. మేం చిప్పపట్టుకుని వెళ్లాలా?' అని రైతు జహంగీర్ ఆవేదన చెందాడు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎంతో హ్యాపీగా పంటను అమ్ముకున్నాం. కానీ ఇప్పుడు రెండు ట్రాక్టర్లలో పత్తి తీసుకెళ్తే.. ఒక్కటే బండి పత్తి తీసుకున్నారు.. ఇంకొకటి వాపసు పంపించారని రైతు తెలిపాడు. తన ఊరి నుంచి 30 కి.మీ. దూరంలో ఉన్న ఈ కంపెనీకికు తీసుకురావడానికి ఒక్క ట్రాక్టర్‌కు రూ.10వేల ఖర్చు వచ్చిందన్నాడు. అక్కడికి వెళ్లిన తర్వాత వాళ్ల కాళ్లు పట్టుకున్నా పత్తిని కొనడం లేదని.. ఈ ఖర్చు ఎవరు భరించాలని ప్రశ్నించాడు. నేను పత్తిని ఎక్కడ అమ్ముకోవాలి.. నేనేమైనా దొంగనా? నేనేమైనా పాకిస్థాన్ నుంచి వచ్చానా? కాళ్లు పట్టుకున్నా కానీ కనికరించలేదని తెలిపాడు. 'రెండు వేలు తీసుకున్నాక ట్రాక్టర్‌ను లోపలికి పంపించారు.. అందులో రెండున్నర క్వింటాళ్ల పత్తిని కట్ చేసింద్రు.. ఇంకో ట్రాక్టర్‌ను కొనలేదు. ఈ పత్తిని నేనేం చేయాలి.. ఎక్కడ పెట్టాలని' కన్నీళ్లు పెట్టుకున్నారు. మీ కాళ్లు మొక్తా.. మీరే నాకు న్యాయంచేయండి అని మాజీ మంత్రి హరీశ్‌రావును విజ్ఞప్తి చేశారు.

## ఖాన్ అకాడమీ సదస్సులో కారేపల్లి కేజీబీవీ ప్రత్యేక అధికారిణికి సన్మానం




కారేపల్లి: ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ జి. ఝాన్సీ సౌజన్య దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ఖాన్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో పాల్గొన్నారు. కేజీబీవీని రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపినందుకు గాను ఎస్‌వో ఝాన్సీని ఖాన్ అకాడమీ నిర్వాహకులు సన్మానించి, సత్కరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి విద్యార్థికీ, ప్రపంచస్థాయి విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఖాన్ అకాడమీ సంస్థను నెలకొల్పింది . డిజిటల్ లెర్నింగ్‌తో పాటు ఉన్నత, నాణ్యత విద్యాలయాలుగా , ఇంటర్నేషనల్ బాకలరేట్ , పాఠ్యాంశాలకు అనుగుణంగా, నైతిక విలువలు, నాయకత్వం, సృజనాత్మకత , విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు కృషి చేసినందుకుగాను రాష్ట్రంలోని మూడు కేజీబీవీ పాఠశాలలను ఎంపిక చేయగా కారేపల్లి కేజీబీవీ రాష్ట్రస్థాయిలో వంద శాతంతో మొదటి స్థానంలో నిలిచింది.

## సత్యసాయిబాబా శతవర్ష జయంతోత్సవం




ధర్పల్లి (ప్రశ్న న్యూస్) ధర్పల్లి సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సత్యసాయిబాబా శతవర్ష జయంతోత్సవం ను పురస్కరించుకొని నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. సాయి సదన్ లో వంద రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు




నిర్వహించడం జరిగింది. భజనలు నగర సంకీర్తనలు గ్రామ సేవలు పల్లకి సేవ వైద్య ఆరోగ్య శిబిరాలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ధ్వజారోహణతో కార్యక్రమంతో ప్రారంభమై ఆధ్యాత్మిక ప్రసంగాలు బాలవికాస్ చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, మండల స్థాయిలో నిర్వహించిన కాలేజీ లెవెల్ స్కూల్ లెవెల్ స్టూడెంట్ లకు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన స్టూడెంట్ లకు బహుమతులు అందించడం జరిగింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న బాలవికాస్ చిన్నారులకు బహుమతుల ప్రధాన ఉత్సవం చేశారు అనంతరం స్వామివారి డోలాయను గురుపూజ వంటి కార్యక్రమాలు రాత్రి వరకు కొనసాగాయి. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడంతో సుమారు 500 మంది వరకు భోజన ప్రసాదం స్వీకరించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి జిల్లా మండల ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నేత కేశవరెడ్డి వర్ధంతి వేడుకల



మేడ్చల్ (ప్రశ్న న్యూస్)భారతీయ జనతా పార్టీ మేడ్చల్ నియోజకవర్గ సీనియర్ నేత నారెడ్డి కేశవ రెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా బిజెపి నేతలు ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. మేడ్చల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ఆవిర్భావం నుండి అనేక కఠోర పరిస్థితులను ఎదుర్కొంటూ,పార్టీ విస్తరణ కొరకు నిరంతర కృషి చేసిన కేశవ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ఆయన కలలుగన్న విధంగా పార్టీకి అధికారాన్ని సాధించేలా లక్ష్యంగా ముందుకు సాగాలని బిజెపి నేతలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి లవంగ శ్రీకాంత్,సీనియర్ నాయకులు చేరుకొమ్ము శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కానుగంటి వంశీ విజయ్,కార్యదర్శి బండి విష్ణు గౌడ్,మహిళా నాయకులుహేమలతా రెడ్డి, జిల్లా నాయకులు బొజ్జ రాఘవా రెడ్డి,వంశీధర్ రెడ్డి, మున్సిపల్ నాయకులు జాకట బాబు రాజు, కేశవా రెడ్డి,కనుగంటి భారత్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన జిల్లా వాసి గంధం హారిక





కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న ఎస్జిఎఫ్ అండర్ 17 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ చాంపియన్షిప్ పోటిల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులూరుపాడు నివాసి గంధం హరిక(17) బంగారు పతకం సాధించింది. జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకం గెలిచిన హరిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటిల్లో వరుసగా వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలపై గెలిచి బంగారు పతకం సాధించి నేషనల్ పోటిలకు అర్హత సాధించింది. భద్రాద్రి జిల్లా జులూరుపాడులో మధ్య తరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన హరిక చిన్నప్పటి నుండి రెజ్లింగ్ పై ఆసక్తి చూపడంతో వ్యవసాయ దారుడైన తండ్రి బాలరాజు, ప్రభుత్వ టీచర్ అయిన సూజత కూతురు హరికను ప్రోత్సహిస్తు ప్రముఖ రెజ్లింగ్ కోచ్ కాశీ హుస్సేన్ వద్ద శిక్షణ ఇప్పించారు. అంచేలంచేలుగా ఎదుగుతు హరిక నేడు రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించి, అండర్ 17 జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయింది. హరిక జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఛైర్మన్, న్యాయవాది ఎండి సాదిక్ పాషా తో పాటు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. భారత దేశం తరుపున ఒలింపిక్స్ లో ఆడి రెజ్లింగ్ లో దేశానికి బంగారు పతకం సాధించాలనేదే తన లక్ష్యం అని గంధం హరిక తెలిపింది. కోచ్ కాశీ హుస్సేన్ కు తనకు సహకారం అందించిన అందరికీ హరిక కృతజ్ఞతలు తెలిపింది.

# సుకన్య సమృద్ధి యోజన

**'ఈరోజే ' మీ ఆడబిడ్డ కోసం సుకన్య సమృద్ధి యోజన ఖాతా తెరవండి**
**మీ కుమార్తె ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోండి**
**మీ ఆడబిడ్డ భవిష్యత్తుకు రూ. 70లక్షల భరోసా**
**గొప్ప పెట్టుబడికి మార్గం సుకన్య సమృద్ధి యోజన**





మేడ్చల్ (ప్రశ్న న్యూస్) ఆడపిల్లల భవిష్యత్తు ఆర్థికంగా స్థిరంగా ఉండాలనే తల్లిదండ్రుల ఆశకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఒక అద్భుతమైన పథకమే సుకన్య సమృద్ధి యోజన. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015 జనవరి 22న బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ఈ పథకాన్ని ప్రారంభించారు. మీ కుమార్తె ఉన్నత చదువుల కోసం లేదా వివాహ ఖర్చుల కోసం మీరు భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో ఈ పథకాన్ని రూపొందించారు. కేవలం తక్కువ మొత్తంతో పెట్టుబడి ప్రారంభించి, దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో డబ్బును కూడబెట్టుకోవచ్చు. అంతేకాకుండా ఈ పథకం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపు ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. ఇది చాలా మంది పన్ను చెల్లింపుదారులకు అదనపు ఆకర్షణ.

### సుకన్య సమృద్ధి యోజన ప్రయోజనాలు..

ఈ పథకం ద్వారా ఆడపిల్లల పుట్టిన తర్వాత నుంచే వారి భవిష్యత్తుకు ఆర్థిక పునాది వేయడానికి అవకాశం లభిస్తుంది
ప్రభుత్వ హామీ, సురక్షితమైన పెట్టుబడి..
ఈ పథకం కేంద్ర ప్రభుత్వంచే హామీ ఇవ్వబడిన పథకం. మీ పెట్టుబడికి పూర్తి భద్రత ఉంటుంది. ఎలాంటి రిస్క్ ఉండదు.

### దీర్ఘకాలిక ప్రయోజనం..

ఈ పథకం దీర్ఘకాలికంగా ఆడపిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రూపొందించబడింది. 15 సంవత్సరాల పాటు పెట్టుబడి పెట్టి 21 సంవత్సరాల మెచ్యూరిటీ కాలం తర్వాత పెద్ద మొత్తాన్ని పొందవచ్చు. ఈ ప్రయోజనాలన్నీ కలిపి సుకన్య సమృద్ధి యోజనను ఆడపిల్లల భవిష్యత్తు కోసం ఒక అద్భుతమైన పెట్టుబడి అవకాశంగా మారుస్తున్నాయి. ఖాతా తెరిచే సమయానికి బాలిక వయస్సు 10 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ ఉండాలి. బాలిక 11 సంవత్సరాలు దాటితే ఈ పథకానికి అర్హులు కారు. ఒక కుటుంబంలో గరిష్టంగా ఇద్దరు బాలికల కోసం ఎస్ఎస్ వై ఖాతాను తెరవడానికి అనుమతి ఉంది.

### నెలకు రూ. 1,000 జమ చేస్తే,

మీరు నెలకు రూ. 1,000 చొప్పున 15 సంవత్సరాలు (మొత్తం 180 నెలలు) జమ చేస్తే, మీ మొత్తం పెట్టుబడి రూ. 1,80,000 అవుతుంది. 21 సంవత్సరాల మెచ్యూరిటీ సమయంలో, అంచనా వడ్డీ (ప్రస్తుత వడ్డీ రేటు 2 శాతం ఆధారంగా) సుమారు రూ. 3,74,612 అవుతుంది. అంటే, మీకు మొత్తం రూ.5,54,612 చేతికి వస్తాయి.

### సంవత్సరానికి రూ.1,50,000 జమ చేస్తే..

మీరు ప్రతి సంవత్సరం గరిష్టంగా రూ.1,50,000 చొప్పున 15 సంవత్సరాలు జమ చేస్తే మీమొత్తం పెట్టుబడి రూ. 22,50,000 అవుతుంది. 21 సంవత్సరాల మెచ్యూరిటీ సమయంలో ప్రస్తుత వడ్డీ రేట్ల ప్రకారం మీకు అంచనాగా రూ.71 లక్షలకు పైగా మొత్తం చేతికి వచ్చే అవకాశం ఉంది. ఈ పథకం తల్లిదండ్రులకు ఎంతో ప్రశాంతతను అందిస్తుంది. మీరు ఇంకా మీ ఆడబిడ్డ కోసం సుకన్య సమృద్ధి యోజన ఖాతా తెరవకపోతే నేడే సమీపంలోని బ్యాంక్ లేదా పోస్టాఫీసును సందర్శించి, మీ కుమార్తె ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేయండి.

# పెద్ద తుప్పర గ్రామానికి చెందిన సాయిబాబాకు గణిత శాస్త్రంలో డాక్టరేట్

**డిపార్ట్మెంట్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గోవా ప్రొఫెసర్ రవికాంత్ చే డాక్టరేట్ అందుకున్న సాయిబాబా**
**హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**








రాజేంద్రనగర్(ప్రశ్న న్యూస్) మండల పరిధిలోని పెద్ద తుప్పర గ్రామానికి చెందిన దుద్యాల సాయిబాబాకు మాథెమాటిక్స్ లో డాక్టరేట్ అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ పూర్తి చేసి ఎన్ఐటి ద్వారా పి.హెచ్ డి కి ఎంపికై డిపార్ట్మెంట్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గోవాలో వర్సిటీలో పీహెచ్డీ పూర్తిచేసి డాక్టర్ రవి రాగోజి పర్యవేక్షణలో థెర్మో కన్వెన్ష్క థ ర్మోలైన్ ఇన్స్టాబిలిటీ స్ ఇన్ ఏ జాఫరీ ఫ్లోయిడ్ సాటిలైటెడ్ మీడియం అండ్ నాన్ లినర్ అనాలసిస్ పై పరిశోధన చేసి ప్రొఫెసర్ రవికాంత్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. పిహెచ్డి డాక్టరేట్ అందుకున్న సాయిబాబా కు గ్రామస్తులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు . రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద తుప్పర గ్రామానికి చెందిన సాయిబాబా గ్రామం లో 1వ తరగతి నుంచి 10 వరకు చదివిన సాయిబాబా మొదటి నుంచి చదువులో ప్రతిభ కనపరిచేవారని,శంషాబాద్ లో ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తి చేసి అత్యధిక ప్రతిభ కనబరిచిన సాయిబాబా, ఉస్మానియా యూనివర్సిటీ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, పిహెచ్డి డిపార్ట్మెంట్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ నేషనల్నేషనల్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గోవాలో రీసెర్చ్ ప్రొఫెసర్ రవి రాగోజు పర్యవేక్షణలో రీసెర్చ్ చేసిన అయన ప్రొఫెసర్ రవికాంత్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు. నా పీహెచ్డీ పర్యవేక్షణలో గైడ్ గా అన్ని విధాలుగా సహకరించిన ప్రొఫెసర్ డాక్టర్ రవి రాగోజు సార్ కు అదే విదంగా నా తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు, కళాశాల ఉపాధ్యాయులకు, నాకు అన్ని విధాలుగా సహకరించిన నా స్నేహితులకు బంధువులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## సిరిసిల్ల - కరీంనగర్ జిల్లాల కాంగ్రెస్ నూతన అధ్యక్షులకు ఘన సన్మానం - శుభాకాంక్షలు

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,**
**బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల,కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ నూతనంగా నియమితులైన సంగీతం శ్రీనివాస్,చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం జిల్లా అధ్యక్షులను పార్టీ సీనియర్ నేత, బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ ఆదివారం వారిని వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించి,అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నేత సుధాకర్ మాట్లాడుతూ,"జిల్లాల్లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తారని,గ్రామాల నుండి జిల్లా దాకా పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపాలని, ప్రజలకు చేరువై,సమస్యల పరిష్కారానికి పోరాడే నాయకత్వం కలిగి ఉండాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు.నూతన అధ్యక్షుల నియామకంతో రెండు జిల్లాల్లో కాంగ్రెస్ శ్రేణుల్లో సానుకూల వాతావరణం నెలకొంది.

## అయ్యప్ప స్వామి పూజలో మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్



కాప్రా (ప్రశ్న న్యూస్) చిన్నచెర్లపల్లి గవర్నమెంట్ స్కూల్ దగ్గర నాదం గురు స్వామి ఆధ్వర్యంలో వినయ్ కుమార్ కన్నె స్వామి ఇంటిదగ్గర జరిగినటువంటి అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ లో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాల ధారణ స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ప్రతి ఒక్కరు యోగా నేర్చుకోండి: అల్లే సత్తయ్య



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాచలూరు హైస్కూల్లో యోగ గురు అల్లే సత్తయ్య యోగ తో సంపూర్ణ ఆరోగ్యం మేధాశక్తి, ఓపిక శక్తి పెరుగుతుందని ఆయుష్ పెరుగుతుంది తెలిపారు. ఆనంద జీవితం సమస్యల నుండి విముక్తి రోగాలనుండి అజ్ఞానం నుండి విముక్తి ఆవేశం నుండి విముక్తి ఒక గంట యోగ వందేళ్ళ జీవితం ఒక గంట యోగ వందల రోగాల నివారణ ప్రతిరోజు యోగ చేయటం వలన ఆనంద జీవితం ఆత్మవిశ్వాసం ఈనెల 23 నుండి 29 వరకు ఉత్తరాఖండ్లో



పూజ స్వామీజీ రాందేవ్ బాబా యోగశిబరికి హాజరు అయినారు. వచ్చిన తర్వాత గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సుమారుగా 500 మందితో యోగా క్లాసు పెట్టాలని గ్రామ పెద్దలు సదానంద గౌడ్ ఏర్పాటు చేస్తానని యోగ గురువు సత్తయ్య తెలియజేయడమైనది. ఇందులో స్కూలు ప్రధానోపాధ్యాయులు హెడ్ మాస్టర్, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు
## తూడి లచ్చన్న ఆశీస్సులు - శుభాకాంక్షలు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని తడగొండ గ్రామానికి చెందిన తోట లచ్చయ్య కుమార్తె అఖిల-వెంకటేష్‌ల వివాహ మహోత్సవానికి ప్రముఖ సామాజిక వేత్త,టీఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న తన యువసేన సభ్యులతో కలసి అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా లచ్చన్న మాట్లాడుతూ, “వివాహం అనేది రెండు కుటుంబాలను కలిపే పవిత్ర బంధం.ప్రేమ, పరస్పర గౌరవం,అర్థం చేసుకోవడం దంపతుల జీవన ప్రయాణాన్ని మరింత అందంగా మారుస్తాయి. మీ ఇద్దరి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో నిండాలి” అని ఆకాంక్షించారు. గ్రామస్తులు,బంధువులు వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు.

# పేద విద్యార్థులకు అండగా నిలిచిన
## ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సేవలు చిరస్మరణీయం

- జ్ఞాన సమాజం నిర్మాణమే స్వేరోస్ ప్రధాన లక్ష్యం
- ఫిట్ ఇండియా ఫౌండేషన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు : కొంకటి శేఖర్
- బోయినిపల్లి మండల కేంద్రంలో ప్రతిజ్ఞా దివస్
- డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) స్వేరో నెట్‌వర్క్ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండల కేంద్రంలో ప్రతిజ్ఞా దివస్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. మండల ఇన్‌చార్జి అక్కెనపల్లి శేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఫిట్ ఇండియా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొంకటి శేఖర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ“జ్ఞాన సమాజ నిర్మాణం కోసం జీవితాంతం కృషి చేస్తున్న ప్రముఖ ఐపీఎస్ అధికారి, గురుకులాల మాజీ సెక్రటరీ డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సేవలు మరువలేనివి. పేద, బలహీన వర్గాల విద్యార్థులను డాక్టర్లు,ఇంజినీర్లు,పైలెట్లు, సైంటిస్టులు,కలెక్టర్లు,ఐపీఎస్ అధికారులు గా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి.అలాంటి గొప్ప నాయకుడి జన్మదినాన్ని ప్రపంచవ్యాప్తంగా స్వేరోస్ ఘనంగా నిర్వహిస్తుండటం గర్వకారణం” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వేరో నాయకులు అలువాల అజయ్,కన్నం అనిల్, సుధాకర్,శేఖర్,ఈశ్వర్, కొంకటి దిలీప్,కొంకటి ప్రవీణ్, పెండ్యాల మహిపాల్ రెడ్డి, మాడిశెట్టి గంగారాం,బత్తిని హరిష్ గౌడ్,బత్తిని అనిల్ గౌడ్, పొన్నాల మల్లేశం,కుర్మ శ్రీనివాస్,బూరుగు మోహన్, చంద్రకాని రవి, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు గోడ గడియారాలు పంపిణీ చేసిన
## ఆటో యూనియన్ అధ్యక్షులు.ఎయాజ్



మంథని ( ప్రశ్న న్యూస్)మంథని మున్సిపల్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు గోడ గడియారాలు అందజేసిన ఆటో డ్రైవర్ల అధ్యక్షులు ఈ గడియారాలు దుద్దెలో శ్రీధర్ బాబు వారి ఆదేశాలతో అభిమానంతో వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల అందరూ పాల్గొని ప్రతి ఒక్క డ్రైవర్ శ్రీధర్ బాబు పంపిణీ చేసిన బ్యాగు గోడ గడియారాన్ని ఆనందంగా స్వీకరించారు ప్రతి ఆటో డ్రైవర్ వారి భార్య పిల్లలతో ఆనందంగా ఉండాలని శ్రీధర్ బాబు కొనియాడారు ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు బొలిశెట్టి సతీష్, పుట్ట రమేష్, బండ నవీన్ జడిగాల లక్ష్మణ్. గౌస్ బాయ్, పులి, మంతని శంకర్, గాండ్ల నాగరాజు, ముత్యం శీను, ఈశ్వర్, మబ్బుసది, సంగ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ కవి అందెశ్రీ నీ గుర్తు చేసుకున్న కొండేల మారుతి.




మంథని ( ప్రశ్న న్యూస్) తెలంగాణా ఉద్యమ అక్షర యోధుడు అందెశ్రీ గారిని కేంద్ర ప్రభుత్వం వారిచే లిపద్మశ్రీలి,. రాష్ట్ర ప్రభుత్వం వారిచే లితెలంగాణ రత్నలి బిరుదు ల ప్రదానం లతో గౌరవ పురస్కారం లతో గుర్తించేలా తగు చర్యలు చేపట్టాలనీ ముఖ్యమంత్రి కి కొండేల మారుతీ వి?ప్తి చేసారు.. ఆదివారం నాడిక్కడ మంథని విద్యార్థి యువత సంస్థ కార్యాలయం లో నిర్వహించిన అందెశ్రీ సంస్మరణ కార్యక్రమం లో పలువురు ప్రసంగించాదరు..అందెశ్రీ సాహిత్య ఔన్నత్యం విశ్లేషణ గావించిన వారంతా ఉద్యమ స్ఫూర్తి కి శక్తి నింపిన మహామూర్తి అని అందెశ్రీ ని శ్లాఘించారు... తెలంగాణా ఉధ్యమ పంథాగా ఆవిర్భావ మైన లివర్దిల్లు తెలంగాణలి ఉద్యమ సంస్థ ఆనాటి దశలో పోషించిన పాత్ర అద్వితీయమని ఆనాటి ధూమ్ ధామ్ ల సమగ్రత లను మారుతీ కొని యాడారు...తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు ?తిరెడ్డీ అధ్యక్షత వహించగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథన విజయ్ కుమార్. తొలి దశ ఉద్యమకారుడు తాటి బుచ్చయ్య. యవ ఉద్యమ కారుడు బె?ంకి దిగంబర్, మలి దశ ఉద్యమ స్ఫూర్తి కర్తలు పోరెడ్డి వెంకట్ రెడ్డి, గట్టు నాగన్న లు పాల్గోని అందెశ్రీ వారి ఔన్నత్యం గూర్చి ప్రసంగించారు..స్వచ్ఛంద సంస్థ యం వి వై అనుభంద శాఖ లివర్దిల్లు తెలంగాణలి సమాధ్వర్యంలో జరిగిన లిఅందెశ్రీ సంస్మరణలి కార్యక్రమం నకు వ్యవహార్త గా కొండేల మారుతీ నిలచారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

- మాన్వాడలో ఎమ్మెల్యే సత్యం ఆదేశాల మేరకు
  ఇందిరమ్మ చీరల పంపిణీ



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఆదివారం బోయినిపల్లి మండలం,మాన్వాడ గ్రామంలో సింగిల్విండో చైర్మన్ వేసిరెడ్డి దుర్గారెడ్డి, మాజీ సర్పంచ్ రామిడి




శ్రీనివాస్ సమక్షంలో, తదితర కాంగ్రెస్ నేతలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు ల్యాగల దేవయ్య గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ, “సాధారణ ప్రజలకు చేరే ప్రతి ప్రభుత్వ పథకం పారదర్శకంగా అమలవ్వాలన్నదే ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయం. గ్రామంలోని ప్రతి మహిళకు చీరలు అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రజల సమస్యలు ఏవైనా ఉంటే వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకుంటాం” అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ సన్నిధిలో
# దుప్పట్ల పంపిణీ

10మంది అభాగ్యులకు పంపిణీ చేసిన డా.శివలీలారెడ్డి సాదియా



నల్గొండ(ప్రశ్న న్యూస్) న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ సన్నిధిలో వసతి లేక అక్కడే ఉంటున్న వారికి తన వంతు సహకారం అందించాలని న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డా.శివలీల రెడ్డి సంకల్పించారు. ఈ విషయాన్ని ధాత సాధియా కు చెప్పగా మానవత్వంతో వసతి సదుపాయం లేని స్థిర నివాస సదుపాయం లేని పది మంది అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.

10 మందికి విశ్వమాత మదర్ తెరిసా అవార్డు గ్రహీత డాక్టర్ శివలీలారెడ్డి మిర్యాలగూడ నివాసి జనయేతీ ఫౌండేషన్ వ్యవస్థాపికులు డాక్టర్ మునిర్ షరీఫ్ మదిహ కుమార్తె సాదియా సహకారంతో చెద్దర్ల పంపిణీ చేయడం జరిగిందని అందుకు ప్రత్యేక అభినందనలన్నారు.
ప్రతి ఒక్కరు జన్మదిన రోజులకు, వివాహ రోజులకు తమవంతుగా చలికాలంలో విపరీతంగా ఉంటుంది కాబట్టి ఫుట్ పాత్ మీద, బస్టాండ్ ఏరియాలలో ఉన్నవారికి ధాతలు, స్థానిక ఎమ్మెల్యే, మంత్రి, రాజకీయ నాయకులు, జిల్లా కలెక్టర్ స్వచ్ఛందంగా చొరవ చూపి సహకారం అందించడమే కాకుండా చెద్దర్ల పంపిణీ చేయాలని డా.శివలీల రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మండల జేసీబీ యూనియన్
## అధ్యక్షులుగా సంబ లక్ష్మీరాజం ఎన్నిక

- యూనియన్ సంక్షేమం - అభివృద్ధి,
  సభ్యుల సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తా
- జీసీబీ యూనియన్ నూతన అధ్యక్షులు : సంబ లక్ష్మీరాజం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండల జేసీబీ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం యూనియన్ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సంబ లక్ష్మీరాజం, ఉపాధ్యక్షులుగా కొండం శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా డబ్బు స్రుజన్ రెడ్డి, కోశాధికారిగా బండారి నవీన్, సంయుక్త కార్యదర్శిగా ఒల్లెపు రాజ్ కుమార్ ఎన్నికై, బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సంబ లక్ష్మీరాజం మాట్లాడుతూ“మండల జేసీబీ యూనియన్ అభివృద్ధి కోసం పారదర్శకంగా, సభ్యులందరికీ అందుబాటులో ఉండే విధంగా పనిచేస్తామని” తెలిపారు.యూనియన్ సభ్యుల సంక్షేమం,సభ్యుల సమస్యల పరిష్కారం,అధికారులతో సమన్వయం వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని పేర్కొన్నారు. “నాపై నమ్మకాన్ని ఉంచిన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు. అందరి సహకారంతో యూనియన్‌ను మరింత బలపరుస్తా” అని లక్ష్మీరాజం అన్నారు.

# ప్రతి నిరుపేద గడపగడకు సంక్షేమ ఫలాలు
## అందించడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయం

- కాంగ్రెస్ పార్టీ మండల యువనేత : కొలుపుల ప్రవీణ్
- మహిళా సంఘాల సభ్యులకు “ఇందిరమ్మ చీరలు” పంపిణీ



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా,చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు కొలుపుల ప్రవీణ్ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఆదివారం గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కొలువుల ప్రవీణ్ మాట్లాడుతూ“కాంగ్రెస్ ప్రభుత్వమే పేదల బాగోగులు చూసే ప్రభుత్వం. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లక్ష్యం ప్రతి ఇంటికి సంక్షేమం చేరాలి, ప్రతి మహిళ ముఖంలో చిరునవ్వు చిగురించాలి. ఇందిరమ్మ చీరలు మహిళలకు ఒక చిన్న బహుమతి మాత్రమే%ొ% ఇకపై గ్రామాల్లో నీరు, విద్యుత్, రహదారులు, గృహాలు, ఉద్యోగాల దిశగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురాబోతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించుకుంటోంది. మేము సైతం ఎమ్మెల్యే సత్యం బాటలోనే పయనిస్తాం” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు పెంచాల సత్తయ్య,కల్లెపల్లి శంకర్,గడ్డం శ్రీనివాస్, తదితర నేతలు, పలువురు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక రంగంలో
## యువత రాణించాలంటే నిధులే బలం

- రాజీవ్ యువ వికాసం నిధులు వెంటనే మంజూరు చేయాలి
- బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి: అతికం రాజశేఖర్ గౌడ్



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) రాజీవ్ యువ వికాసం నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన విడుదల చేయాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల యువత వ్యాపారాలు, స్టార్టప్‌లు, చిన్నతరహా పరిశ్రమలలో ఎదగాలంటే ఈ నిధులు కీలకమని తెలిపారు.

యువతలో నైపుణ్య అభివృద్ధి, ఉపాధి అవకాశాల సృష్టి, పారిశ్రామిక దిశగా ప్రోత్సహించడానికి రాజీవ్ యువ వికాసం ప్రభావవంతమైన పథకమని రాజశేఖర్ గౌడ్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఆలస్యం చేయకుండా తక్షణమే నిధులు విడుదల చేసి యువతకు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి చొప్పదండి నియోజకవర్గ నాయకులు బోయిని వేణు యాదవ్, మహేశుని సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# సాయిపల్లవితో అనుపమ్ ఖేర్ సెల్ఫీ..

## ఇంతకీ ఏంటో స్పెషల్..?

తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించిన భామల్లో ఒకరు సాయిపల్లవి. ఈ భామ సోషల్ మీడియాలో అప్పుడప్పుడు అభిమానులను పలుకరిస్తూ వారిలో జోష్ నింపుతుంటుందని తెలిసిందే. తాజాగా సాయిపల్లవి దిగిన ఓ సెల్ఫీ నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ బ్యూటీ ఓ ప్రముఖ వ్యక్తితో సెల్ఫీ దిగింది. ఇంతకీ అతడెవరనే కదా మీ డౌటు..? ప్రముఖ బాలీవుడ్ దర్శకనిర్మాత అనుపమ్ ఖేర్.ప్రస్తుతం గోవాలో ఐఎఫ్ఎఫ్ఐ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అనుపమ్ ఖేర్ ఇన్‌స్టాగ్రామ్‌లో సెల్ఫీని షేర్ చేస్తూ.. ఐఎఫ్ఎఫ్ఐలో అందమైన సాయి పల్లవిని చూసినందుకు నాకు చాలా ఆనందంగా ఉంది. మా చిన్నపాటి సమావేశంలోనే సాయిపల్లవి నిజమైన, ఆప్యాయతగల, సహజమైన, మర్యాదగల వ్యక్తిగా కనిపించింది. ఆమె చాలా ప్రతిభావంతురాలైన నటి అని నాకు తెలుసు. సాయిపల్లవి నుంచి రానున్న సినిమాలకు నా శుభాకాంక్షలు.. జై హో అంటూ క్యాప్షన్ పెట్టాడు అనుపమ్ ఖేర్. అనుపమ్ ఖేర్ ప్రస్తుతం తెలుగులో ప్రభాస్ హీరోగా నటిస్తోన్న తెలుగు మూవీ ఫౌజీలో కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే.అనుపమ్ ఖేర్ స్వయంగా సాయిపల్లవితో సెల్ఫీ దిగడం విశేషం. ఇక ఈ సెల్ఫీ చూసిన అభిమానులు మీరిద్దరూ కలిసి ఓ సినిమా చేయాలని కోరుకుంటున్నారు.

### పరిస్థితి దారుణంగా

# మారుతోంది

## ఢిల్లీ వాయు కాలుష్యంపై కృతి సనన్ ఆందోళన

బాలీవుడ్ నటి కృతి సనన్ ఢిల్లీలో తీవ్రమవుతున్న వాయు కాలుష్యం గురించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఢిల్లీ ఎలా ఉండేదో తనకు తెలుసని కానీ ఇప్పుడు పరిస్థితి దారుణంగా మారుతోందని ఆమె తన ఆవేదనను పంచుకున్నారు. కృతి కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం 'తేరే ఇష్క్ మే'. ఈ సినిమాలో ధనుష్ కథానాయకుడిగా నటిస్తుండగా ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించగా.ఈ వేడుకలో కృతి మాట్లాడుతూ.. ఢిల్లీలో కాలుష్యంపై స్పందించింది. "ఢిల్లీలో వాయు కాలుష్యం దారుణంగా మారుతోంది. ప్రస్తుతం ఉన్నదాని కంటే మరింత దారుణంగా మారబోతుంది. నేను ఢిల్లీ వాసినే. గతంలో ఇక్కడి పరిస్థితి ఎలా ఉండేదో నాకు తెలుసు, ఇప్పుడు అది మరింత దిగజారిపోతోంది. దీనిని అడ్డుకోవడానికి తక్షణమే ఏదైనా చేయాలి. లేకపోతే మనం పక్కపక్కనే నిలబడ్డా కూడా పొగ మంచు, ధూళి కారణంగా ఒకరినొకరు చూసుకోలేని పరిస్థితికి చేరుకుంటాం". అంటూ కృతి చెప్పుకొచ్చింది.





## అది చాలెంజ్‌తో కూడుకున్న పని..

# హాట్ టాపిక్‌గా కీర్తిసురేశ్ కామెంట్స్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ కీర్తిసురేశ్ మహానటి సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న ఈ భామ తమిళం, తెలుగుతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. పక్కా ప్రొఫెషనల్‌గా ఉండే ఈ బ్యూటీ ఫిట్‌నెస్‌పై కూడా మంచి ఫోకస్ పెడుతుందని తెలిసిందే. ఈ ముద్దుగుమ్మ ఓ విషయంలో ఇప్పటికీ ఫైట్ చేస్తుందట. ఇంతకీ ఏమిటా విషయమనుకుంటున్నారా..? కీర్తిసురేశ్ మంచి ఫుడ్ లవర్. ఈ విషయంలో ఇబ్బంది పడుతుందట. ఓ చిట్ చాట్‌లో ఇదే విషయమై కీర్తిసురేశ్ మాట్లాడుతూ.. ఫుడ్‌పై నాకున్న ఇష్టాన్ని నియంత్రించుకునే విషయంలో నేనిప్పటికీ నాతో నేనే ఫైట్ చేస్తుంటానని.. కఠినమైన డైట్‌ను ఫాలో అవడం తనకు చాలెంజ్‌తో కూడుకున్న పని అని చెప్పింది కీర్తిసురేశ్. మొత్తానికి ఓ వైపు ఫుడ్ విషయంలో బ్యాలెన్స్ తప్పుతున్న ఫిజిక్ మెయింటైన్ చేయడంలో మాత్రం కీర్తిసురేశ్ కాంప్రమైజ్ అవడం లేదని ఈ బ్యూటీ లుక్స్ చూస్తే తెలిసిపోతుంది. ఫిట్‌నెస్ జర్నీ విషయంలో తన అభిమానులకు స్ఫూర్తిగా నిలిచే కీర్తిసురేశ్ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కీర్తిసురేశ్ ప్రస్తుతం తమిళంలో రివాల్వర్ రీటా సినిమాతోపాటు సినిమాలో నటిస్తుంది.

## చనువుతోనే ఎర్రబెల్లిని సరదాగా తోసేశా..

## వీడియో వివాదంపై బ్రహ్మానందం



టాలీవుడ్ యాక్టర్ మోహన్ బాబు సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ఈవెంట్ ఏర్పాటు చేశారు. ఈవెంట్‌కు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఈవెంట్‌కు హాజరైన వారిలో లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందంతోపాటు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కూడా ఉన్నారు. అయితే ఈవెంట్‌లో ఎర్రబెల్లి దయాకర్ రావు ఓ ఫొటో దిగుదామని బ్రహ్మీని చేయి పట్టుకుని అడిగారు. ఈ క్రమంలో బ్రహ్మానందం కొంచెం (సరదాగా) ఎర్రబెల్లి దయాకర్‌రావును లెక్కచేయనట్టుగా నో చెప్పారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. ఎర్రబెల్లితో ఫొటో దిగేందుకు బ్రహ్మానందం నో చెప్పారంటూ కామెంట్లు తెరపైకి వచ్చాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మానందం స్పందించారు. నేను ఉదయాన్నే ఓ వీడియో చూసి నవ్వుకున్నాను. నేను నిన్న మోహన్ బాబు ఫంక్షన్ వెళ్లిన టైంలో బాగా రాత్రి అయిందని హడావుడిగా ఉన్నా. అంతలోనే నాకు దయా అన్న ఎదురయ్యాడు. రాన్న రాన్న ఫొటో తీసుకుందామని దయా అన్న అంటే నేను ఫొటో వద్దు ఏమీ వద్దని అక్కడి నుంచి వచ్చేశా. అయితే అది చాలా మంది మిత్రులు అపార్థం చేసుకున్నట్టున్నారు. దయాకర్‌గారితో నాకు 30 ఏళ్ల అనుబంధం ఉంది. నాకు మంచి మిత్రులు. మేం ఫ్యామిలీ ఫ్రెండ్స్‌లా ఉంటాం. ఆయనతో ఉన్న చనువుతోనే అలా సరదాగా తోసేశాను. దాన్ని నేను కావాలనే చేసినట్టు కొంతమంది మీడియా మిత్రులు అపార్థం చేసుకున్నారు. ఈ వీడియో చూసిన ఆయన, నేను నవ్వుకున్నాం. ఈ విషయంపై క్లారిటీ ఇచ్చేందుకు ఈ వీడియో చేస్తున్నానన్నాడు బ్రహ్మీ.

# బ్లాక్ బస్టర్ పక్కా..


## పవన్ కల్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్‌పై నిర్మాత రవిశంకర్ క్లారిటీ

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్ గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ హిట్ అందించిన హరీష్ శంకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది.కాగా పవన్ కల్యాణ్ పొలిటికల్ కమిట్ మెంట్స్ కారణంగా గతంలో పలు మార్లు వాయిదా పడుతూ వచ్చిన ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ ఫినిషింగ్ స్టేజ్‌లో ఉన్నట్టు ఇప్పటికే వార్తలు వచ్చాయని తెలిసిందే. అయితే సినిమా ఎప్పుడు విడుదలవుతుంది.. ఇంతకీ మిగిలిన అప్‌డేట్స్ ఎప్పుడు వస్తాయంటూ తెగ డైలమాలో పడిపోయారు అభిమానులు. తాజాగా వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్ రవిశంకర్ చేసిన కామెంట్స్ అభిమానులను ఎగిరిగంతేసేలా చేస్తున్నాయి.ఆంధ్ర కింగ్ తాలూకా ఈవెంట్‌లో నిర్మాత రవిశంకర్ మాట్లాడుతూ.. మీరు ఓజీని ఎంజాయ్ చేశారు. ఉస్తాద్ భగత్ సింగ్ డబుల్ వినోదాన్ని అందిస్తుంది. పవన్ కల్యాణ్‌కు అభిమాని అయిన డైరెక్టర్ హరీష్ శంకర్ తన ఫేవరేట్ యాక్టర్‌కు అదిరిపోయే బ్లాక్ బస్టర్ అందించేందుకు చాలా బాగా కష్టపడుతున్నాడన్నారు. అంతేకాదు ఉస్తాద్ భగత్ సింగ్‌ను 2026 ఏప్రిల్‌లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. సినిమా విడుదలయ్యాక అన్ని రికార్డులు ఉస్తాద్ భగత్ సింగ్ కిందికే వస్తాయని ధీమా వ్యక్తం చేశారు రవి శంకర్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఉస్తాద్ భగత్ సింగ్ విడుదలపై కూడా హింట్ రావడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. ఇప్పటికే లాంచ్ చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ ఫస్ట్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్‌లో తనదైన మ్యానరిజంతో సాగుతున్న పవన్ కల్యాణ్ డైలాగ్స్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. బ్లాక్ బస్టర్ గబ్బర్ సింగ్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ఉస్తాద్ భగత్ సింగ్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.



## హార్ట్ అటాక్ హీరోయిన్ ఆదా శర్మ

# ఇంట తీవ్ర విషాదం..



హార్ట్ అటాక్ చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన ఆదాశర్మ ఇంట తీవ్ర విషాదం నెలకొంది. ఆమె అమ్మమ్మ తులసి సుందర్ కొంచ్చ అనారోగ్యంతో బాధపడుతూ నెలరోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆదివారం (నవంబర్ 23) పరిస్థితి విషమించడంతో ఈ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ ఘటనతో ఆదా శర్మ కుటుంబంలో శోకసంద్రం నెలకొంది. ఈ ఏడాది ప్రారంభంలో అమ్మమ్మ పుట్టినరోజును గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసిన ఆదా, సోషల్ మీడియాలో ఇద్దరు కలిసి ఉన్న అందమైన వీడియోను షేర్ చేసి అభిమానులను ఆకట్టుకుంది. అయితే కొద్ది నెలల్లోనే ఈ విషాదం సంభవించడంతో ఆమె ఫ్యామిలీ దుఃఖ సాగరంలో మునిగిపోయింది. తులసి సుందర్ మృతికి పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు సంతాపం తెలియజేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని పోస్టులు పెడుతున్నారు. పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన 'హార్ట్ అటాక్'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఆదా శర్మ తరువాత క్షణం, గరం, కల్కి, సన్నాఫ్ సత్యమూర్తి, సుబ్రమణ్యం ఫర్ సేల్ వంటి చిత్రాల్లో నటించి మంచి పేరు తెచ్చుకుంది. హీరోయిన్‌గా, సెకండ్ హీరోయిన్‌గా, సహాయ నటి పాత్రల్లోనూ తనదైన నటనతో ఆకట్టుకుంది. హిందీలో 'ది కేరళ స్టోరీ'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆమె, 'బస్తర్: ది నక్సల్ స్టోరీ'తో పాన్ ఇండియా స్థాయిలో మరింత ఫేమ్ సంపాదించింది. ఈ సినిమాలతో పాటు వరుసగా వివాదాల్లో నిలుస్తూ వార్తల్లో నిలిచిన ఆదా శర్మ, ఇటీవల విక్రమ్ భట్ దర్శకత్వంలో వచ్చిన 'తుమ్సే మేరి కసమ్'లో చివరిసారిగా కనిపించింది. అనుపమ్ ఖేర్, ఇష్వాక్ సింగ్, ఈషా డియోల్ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రం ఆదాకి సరికొత్త అనుభవాన్ని ఇచ్చింది. ప్రస్తుతం ఆమె చేతిలో పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లు ఉండగా, ఈ ఆకస్మాత్తు విషాదం ఆమెను తీవ్ర మనోవేదనకు గురిచేసింది.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు మరిచిన అధికారులు



- అర్హత లేని వాళ్ళు బిల్డర్లుగా మారి జోరుగా అక్రమ నిర్మాణాలు
- చర్యలు తీసుకోవడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా విఫలం
- నోటీసులు ఇచ్చి కూల్చివేతలు, సీజ్ చేయకుండా వదిలివేయడం లో అంతర్యమేమి.?
- బిల్డర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు టౌన్ ప్లానింగ్ అధికారులను భయపెట్టిస్తున్నారా.?
- సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో జోరుగా అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణాలు సీజ్ ఎప్పుడు జరిగేను







**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. అధికారులను బిల్డర్లు భయాందోళనకు గురిచేస్తూ స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో జోరుగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో బిల్డర్లు చేసే అక్రమ నిర్మాణాలకు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధుల మద్దతు ఉందంటూ ఫిర్యాదుదారులను, అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు బిల్డర్లు. అధికారులు కూడా అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా వాళ్ల కు వత్తాసు పలుకుతున్న రాజకీయ నాయకుల ప్రజాప్రతినిధుల పేరు చెప్పి కాలక్షేపం చేయడం సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సర్వసాధారణంగా మారింది.

### డిప్యూటీ కమిషనర్, ఏసీపీ ల నిర్లక్ష్యం..

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ కమిషనర్, ఎసిపి నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. బిల్డర్లకు పరోక్షంగా మద్దతు ఇస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకోవడం లేదని కోర్టును ఆశ్రయిస్తే తప్ప అధికారులు స్పందించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. మరి ప్రభుత్వాన్ని నియమ నిబంధనలు ఎందుకో అధికారులకే తెలియాలి. భవనాల అనుమతి పత్రాలను రిపోర్టర్లకు కూడా అధికారులు ఇవ్వకుండా తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడం ఎంతవరకు సమంజసమో.

### అనుమతి రెండంతస్తులు నిర్మాణాలు అయిదారంతస్తులు

రెండు, మూడు అంతస్తులకు అనుమతులు తీసుకొని అయిదారు అంతస్తులు నిర్మాణాలు చేయడం సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సర్వసాధారణంగా మారింది. పక్కింటి నెంబర్ 11-4-322/20/44 అక్రమ నిర్మాణానికి ఎలాంటి సెట్ బ్యాక్లు లేవని గతంలో అధికారులు నోటీసులు పూర్తిగా జారీచేసి కూల్చి వేయడానికి సిద్ధంగా ఉండి కూడా కూల్చివేయకపోవడం వెనక లంచాలే కారణమన్న ఆరోపణలు ఉన్నాయి. పక్కింటి నెంబర్ 12-11-41 అక్రమ నిర్మాణానికి రెండు అంతస్తుల అనుమతి ఉందని ఐదు అంతస్తులు ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా బిల్డర్ నిర్మించడంతోపాటు పది అడుగులు కూడా లేని ఇంత చిన్న గల్లీలో ఎలా నిర్మిస్తున్నారని స్థానికులు అనేక ఫిర్యాదులు చేశారు. అయితే బిల్డర్ తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి అధికారులకు లంచాలు ఇచ్చి నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పక్కింటి నెంబర్ 12-11-1579 అక్రమ నిర్మాణం బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో రహదారిపై అక్రమ సెల్లార్ అక్రమ అంతస్తులతో కమర్షియల్ నిర్మాణం జరుగుతుంటే చర్యలు తీసుకోవలసిన అధికారులు స్థానిక కార్పొరేటర్ పేరు చెప్పి మౌనంగా ఉండడం పలు అనుమానాలు తావిస్తుంది. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో కార్పొరేటర్లు అక్రమ నిర్మాణాల దందా జోరుగా చేస్తున్నారని ప్రతి అక్రమ నిర్మాణం వెనుక కార్పొరేటర్ హస్తము ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్పొరేటర్లు ప్రజల సమస్యలు తీర్చడం పక్కనపెట్టి అక్రమ నిర్మానాలు చేయించి సొమ్ము చేసుకోవడమే ఆనయవాయితీగా పెట్టుకున్నారు. మరి ఇలాంటి అవినీతి కార్పొరేటర్ లను ఎందుకు ప్రజలు ఎన్నుకుంటున్నారో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికైన సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ, జోనల్ కమిషనర్లు స్పందించి ఈ అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్‌లో గడల అనిత- దేవాన్ష్ ప్రతిభ

- అనిత- దేవాన్ష్ రాష్ట్ర స్థాయికి అర్హత - డీసీపీ బసవరెడ్డి అభినందనలు





**భీంగల్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా,భీంగల్ మండలం, జాగిర్యాల గ్రామానికి చెందిన గడల అనిత,దేవాన్ష్ తల్లీ కొడుకులు క్రీడా రంగంలో దూసుకెళ్తున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో జరిగిన జిల్లా స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు ఆదివారం ఉత్సాహంగా సాగాయి. ఇందులో తల్లి–కొడుకు కలిసి సత్తా చాటుతూ పతకాల పంట పండించారు. గడల అనిత మూడు విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరచి జిల్లా స్థాయిలో నిలిచారు. షాట్‌పుట్‌లో స్వర్ణ పతకం.లాంగ్ జంప్‌లో రజత పతకం. 100 మీటర్ల పరుగులో కాంస్య పతకం ఇక గడల దేవాన్ష్ 100 మీటర్ల పరుగు పందెంలో రజత పతకం సాధించి తన ప్రతిభ చాటాడు.తల్లి అనిత, కుమారుడు దేవాన్ష్ ఇద్దరూ రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం ఆనందదాయక విషయం. వారిద్దరి విజయాలను పురస్కరించుకుని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బసవ రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.క్రీడారంగంలో తల్లి నుంచి కొడుకు వరకు ఇలాంటి ప్రతిభ కనిపించడం నిజామాబాద్ జిల్లా క్రీడా వాతావరణానికి కొత్త ఉత్సాహం నింపుతోందని డీసీపీ అభివర్ణించారు. ఈ నేపథ్యంలో భీంగల్ మండలం, పలువురు నిజామాబాద్ జిల్లా నాయకులు, ప్రముఖులు తలకి5,తనయుల క్రీడా ప్రతిభలను కొనియాడుతూ హర్షం వ్యక్తం చేసి, అభినందనలు తెలియజేశారు.

## మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి స్మారక అవార్డు అందుకున్న ముషీరాబాద్ డిపో కండక్టర్ మోసిన్

- తెలంగాణా మైనారిటీ వర్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** తెలంగాణా మైనారిటీ వర్కర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి స్మారక అవార్డు కార్యక్రమం ఆదివారం తొలిచోకి వీ ఐ పి స్కూల్ లో రాష్ట్ర అధ్యక్షులు ఫారూక్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనీకి ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్ డా. చిన్నా రెడ్డి, రిటైర్డ్ ఐ ఎఫ్ ఎస్ ఏ జె అక్బర్ హాజరు కావడం జరిగింది.డా. చిన్నా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్య లను ప్రభుత్వం పరిష్కరిస్తుందిని, ఆర్టీసీ నీ ప్రభుత్వం లో విలీనం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు.వివిధ డిపార్ట్మెంట్ లోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యోగ భాద్యత తో పాటు సామాజిక, సేవ రంగాలలో విశిష్ట సేవలకి గుర్తింపు గా, దాదాపు 70 మంది ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగింది. ఆర్టీసీ విభాగం తరపున ముషీరాబాద్ డిపో కండక్టర్ మొహమ్మద్ మోసిన్ నీ స్మారక అవార్డు తో పాటు శాలువా గోల్డ్ మెడల్, ప్రశంస పత్రం తో సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఆర్టీసీ మైనారిటీ అసోసియేషన్ అధ్యక్షులు హీదాయత్ అలీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్, రాష్ట్ర నాయకులు మొహమ్మద్ మోసిన్ హాజరైనారు.

## డిసెంబర్ 1వ తేదీ నాడు భగత్ సింగ్ విగ్రహా ఆవిష్కరణ

- కరపత్రలను విడుదల చేసిన పిడిఎస్ యూ ఫ్రెండ్స్ యూత్



**కామారెడ్డి (ప్రశ్న న్యూస్)** స్థానిక బీర్కూర్ మండల కేంద్రంలో గల సొసైటీ సొసైటీ చౌరస్తా లో భగత్ సింగ్ కరపత్రల విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు యన్. బాల్ రాజ్ మాట్లాడుతూ మన దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయస్సునుండే బ్రిటిష్ వారిపై పోరాటం చేసిన గొప్ప వీరుడు మన భగత్ సింగ్, ఎందుకంటే దేశంలో బ్రిటిష్ ప్రభుత్వం మన ప్రజలపై పెత్తనం, అరాచకాలు, మన భారత దేశం యొక్క సంపాదను కొల్లాకొట్టడం లాంటి అనేక చర్యలపై భగత్ సింగ్ విరుచుకుపడ్డాడు. అందులో భాగంగానే బ్రిటిషారాళ్లను మన దేశం నుండి వెళ్ళాకొడితేనే తప్ప మనం స్వేచ్ఛగా జీవించాలేమని భావించి, భగత్ సింగ్ బ్రిటిష్ లపై అనేక రూపల్లో పోరాటాలు రూపొందించి పోరాడసగాడు బ్రిటిష్ లను గడగడాలడించిన భగత్ సింగ్ ని మాత్రం బ్రిటిష్ ప్రభుత్వం కుట్ర చేసి జైలులో నిర్భందించి 1931 మార్చి 23 న ఉరితీసి చంపడం జరిగింది.కావున ఇలాంటి పోరాట పటిమ కల్గిన మన దేశం వీరుడు భగత్ సింగ్ ని ఈ నాటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, అయన పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరడం జరిగింది. డిసెంబర్ 1 వ తేదీనాడు బీర్కూర్ లోని భగత్ సింగ్ చౌరస్తా లో జరగబోయే భగత్ సింగ్ విగ్రహా ఆవిష్కరణను విద్యార్థులు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్ని విజయవంతం చేయాలని కోరడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్, పి డి ఎస్ యు నాయకులు బోడ సాయి, అరవింద్,ఫ్రెండ్స్ యూత్ సభ్యులు వినోద్, మరియు మాజీ ఎంపీటీసీ సందీప్ పటేల్, కోరిమె రఘు, మన్నన్, అరిగే ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేట సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలు జోరు

- నోటీసులు ఇచ్చి చర్యలు మరిచిన టౌన్ ప్లానింగ్ అధికారులు
- అక్రమ నిర్మాణాలపై చర్యలు శూన్యం, సెటిల్మెంట్ల కె ప్రాధాన్యం
- అవినీతిలో పూరుకుపోయిన బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం





**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** బేగంపేట సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు దర్శనమివ్వడం బేగంపేట సర్కిల్లో ప్రత్యేకత స్థానిక ప్రజాప్రతినిధుల పేరుతో జోరుగా అక్రమ నిర్మాణాలు జరగడం ఇక్కడ పరిపాటిగా మారింది. అధికారులకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకోకుండా సెటిల్మెంట్లు చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ గత కొంతకాలంగా ఏసిపి లేకపోవడంతో అక్రమ నిర్మాణాలకు హద్దు అదుపు లేకుండా పోయింది. సెక్షన్ అధికారులు టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ లు అందిన కాడికి దండుకొని అక్రమ నిర్మాణాలు జోరుగా సాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గతంలో ఉన్న చైన్ మెన్లు ఇప్పటికీ తమ అవినీతి హస్తాన్ని ఇక్కడ చూపించడం ప్రత్యేకతగా మారింది. ఇప్పుడు జరుగుతున్న చాలా అక్రమ నిర్మాణాలలో గత చైన్ మెన్ ల పేరు ప్రముఖంగా వినిపించడం జరుగుతుందని స్థానికులు మండిపడుతున్నారు. రెజిమెంటల్ బజార్లోని దాదాపు 50 గజాల స్థలంలో 5 అంతస్తుల భారీ అక్రమ నిర్మాణం వెనుక బేగంపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు భారీగా నగదు ముట్టినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా హైదర్ బస్తి లోని పక్కింటి నెంబర్ 5-2- 352 /ఏ లో భారీ అక్రమ నిర్మాణం జరుగుతుందని దీనిపై ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు నోటీసులు జారీ చేసి చేతుల దులుపుకోవడం విడ్డూరంగా మారింది. ఈ అక్రమ నిర్మాణాలకు గతంలో ఉన్న చైన్ మెన్ లు పూర్తిగా సహకరిస్తున్నారని ఇప్పటికి చర్యలు తీసుకోకుండా వాళ్ళే అడ్డుకుంటున్నారని స్థానికుల మండిపడుతున్నారు. ఇప్పటికైనా బేగంపేట సర్కిల్ ఏసిపి శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్లు స్పందించి ఈ అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నా జీవితంలో “ఆనందం” లేదు

# విషాదమే:మహేందర్

## బోయిన్ పల్లి మార్కెట్లో ఆత్మహత్య యత్నం కలకలం

- మహేందర్ రెడ్డి అనే కూరగాయల వ్యాపారి శ్రీనివాస్ గౌడ్,చైర్మన్,గిరిధర్ పేర్లు లేఖలో రాసి సూసైడ్ కిపాల్పడ్డాడు
- దశాబ్దా కాలంగా బోయిన్ పల్లి మార్కెట్లో కూరగాయల వ్యాపారం చేస్తున్న మహేందర్ రెడ్డి
- గతంలో లేని ఆంక్షలు, ఇప్పుడు కొత్తగా ఏంటి అంటున్న మార్కెట్ వర్గాలు.
- మార్కెట్ కి సంబంధం లేని వాళ్లు వ్యాపారం చేయడం నేరం,త్వరలో మార్కెట్ ప్రక్షాళన చేస్తాం:చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు
- లైసెన్స్ దారులకు (కమీషన్ ఏజెంట్లు) మాత్రమే మార్కెట్లో కి అనుమతి
- బోయిన్ పల్లి మార్కెట్లో సంబంధం లేని వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు
- మహేందర్ రెడ్డి సూసైడ్ కి మాకు సంబంధం లేదు: ఆనంద్ బాబు
- జీ.శ్రీనివాస్ లైసెన్స్ పై అధికారులతో చర్చిస్తాం:రాగిరి
- పాలకమండలి సాహసోపేతమైన నిర్ణయాలకు - భవిష్యత్తులో మార్కెట్ ఖాళీ అవుతుందా.?
- డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో మార్కెటింగ్ డైరెక్టర్ అధికారులు జారీ చేసిన “175” లైసెన్స్ లు,2013 నూతనంగా మరో “44” లైసెన్స్ లు జారీ చేశారు.
- “తికమక లెక్క దొరకదు పక్కా” అసలుకే ఎసరు పెడుతుంది ఎవరు.?
- ఒకరి ఆత్మహత్య యత్నం, అందరిలో ఆందోళన వ్యక్తం










**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.గత కొన్ని రోజులుగా “జీ.శ్రీనివాస్ వర్సెస్ మహేందర్ రెడ్డి ఫైట్ నడుస్తుంది.? అసలు ఈ సమస్యకు నిప్పు పెట్టింది ఎవరు.? ఎందుకు మంట పెట్టాల్సి వచ్చింది. బోయిన్ పల్లి మార్కెట్ లో లైసెన్స్ లు ధరలు అంతా ఇంతా కాదు, ఏకంగా కోట్లల్లో ధర పలుకుతోంది.ఆసియాలోనే అతి పెద్ద మార్కెట్ అయిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్. గతంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ “మనీకీ బాత్”లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ పై ప్రశంసల వర్షం కురిపించిన విషయం విదితమే, అలాంటి బోయిన్ పల్లి మార్కెట్ కి సగటున ఇరవై ఏడు టన్నుల కూరగాయలు దిగుమతి అవుతున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అదిగాక ఏటా మార్కెటింగ్ డిపార్ట్మెంట్ కి సుమారు 14 కోట్ల రూపాయలు మార్కెట్ ఫీజు ద్వారా ఖజానాలో జమ అవుతున్న విషయం అందరికి తెలిసిందే.ఈ నేపథ్యంలో బోయిన్ పల్లి మార్కెట్ లో కూరగాయల వ్యాపారం నిర్వహించే వ్యక్తులు ఎవ్వరైనా లైసెన్స్ లు విక్రయిస్తే కోట్లు రూపాయలు ఖర్చు అయిన వెనుకాడ కుండా సొంతం చేసుకుంటున్నారు. ఇలా తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్ శాఖకు ఎగ నామాలు పెడుతూ అడ్డదారిలో లైసెన్స్ లు కొనుగోలు చేసి వ్యాపార సముదాయాలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రక్రియ ఇవాళ నిన్న జరుగుతున్న అంశం కాదు,గత కొన్నేళ్లుగా జరుగుతున్న తంతు. అయితే మార్కెటింగ్ డిపార్ట్మెంట్ అధికారులు వ్యవసాయ చట్టానికి తూట్లు పొడవ కుండా వ్యాపారం చేస్తూ, మార్కెట్ ఫీజు చెల్లిస్తే చాలు అనుకొని చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల “ఇంతింతై వటవృక్షం”లాగా ఎదిగిన వ్యాపారం ఇప్పుడు చిక్కుల్లో పడింది అనడానికి
“జీ.శ్రీనివాస్ వర్సెస్ మహేందర్ రెడ్డి”ఓ ఉదాహరణ.

### అసలు ఆత్మహత్యయత్నానికి కారణం..

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అప్పటి మంత్రి ముఖేష్ కుమార్ గౌడ్ 2013 లో కొన్ని లైసెన్స్ లు బోయిన్ పల్లి మార్కెట్ కి జారీ చేశారు. ఆ కొన్ని లైసెన్స్ లో ఒకటైనదే జీ.శ్రీనివాస్ గౌడ్ 2014 లో సంపత్ అనే వ్యక్తికి(పార్టిషన్ డిడ్)విక్రయించిన్నట్లు సూసైడ్ నోట్ లో రాశాడు. అలాగే సంపత్ తోపాటు మరో ఇద్దరు ఆ లైసెన్స్ లో జత అయ్యారు. గత దశాబ్ది కాలంగా బోయిన్ పల్లి మార్కెట్ లో కూరగాయల వ్యాపారం నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు “సంపత్”చనిపోవడంతో మిగిలిన ఇద్దరులో ఒకరైన మహేందర్ రెడ్డి వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు.ఆయనకు జీ.శ్రీనివాస్ మరోసారి 2017లో పార్టిషన్ డిడ్ చేసినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. చివరగా మహేందర్ రెడ్డి సతీమణికి కూడా మరోసారి పార్టిషన్ డిడ్ చేశాడు జీ.శ్రీనివాస్. ఇలా వరుసగా మూడు సార్లు ముగ్గురు పై మార్చిన సదరు లైసెన్స్ దారుడు,ఇప్పుడు ఏకంగా మహేందర్ రెడ్డి ఎవరు అని ప్రశ్నించడం నిజంగా శోచనీయమని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో గత కొంత కాలంగా అదే మార్కెట్ కి చెందిన వ్యక్తి లైసెన్స్ హోల్డర్ అయిన జీ.శ్రీనివాస్ కి లేని పోనీ మాటలు చెప్పి (మహేందర్ రెడ్డి)అతని వద్ద నుంచి”తక్ పట్టి”(వ్యాపార లావాదేవీల పుస్తకం)ని అధికారుల సహాయ సహకారాలతో తీసుకుని పలు ఇబ్బందులకు కారణం అయ్యాడని సూసైడ్ నోట్ లో వాపోయారు. మరో విషయం ఏమిటంటే “తక్ పట్టి”నీకు కావాలంటే డబ్బులు డిమాండ్ చేశారని వాళ్ళ పేర్లు సైతం లేఖలో పేర్కొన్నారు. అనంతరం నా(మహేందర్ రెడ్డి) చావుకు లైసెన్స్ దారులు జీ.శ్రీనివాస్,బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు,మేడిశెట్టి గిరిధర్ ముగ్గురు కారణం అని ఆయన లేఖలో పేర్కొన్నారు.

### బోయిన్ పల్లి కమిటీ చైర్మన్..

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ లో లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేస్తున్న వారి పై చర్యలు తప్పవని,గతంలో కూడా పలు మార్లు హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. మరో విషయం ఏమిటంటే అసలు మహేందర్ రెడ్డి అనే వ్యక్తి ఎవరో తనకు తెలియదన్నారు. అతనుకు సంబంధించి మా వద్ద ఎలాంటి అధికారికంగా వివరాలు లేవన్నారు. గతంలో మార్కెట్లో గలాట సృష్టిస్తే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తామంటే అసోసియేషన్ పెద్దలు అడ్డుపడంతో వదిలేశామన్నారు. మహేందర్ రెడ్డి నాటకాలతో అందరినీ తప్పు దోవ పుట్టిస్తున్నాడని చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు తెలిపారు. మరో ముఖ్య విషయం ఏమిటంటే బోయిన్ పల్లి మార్కెట్ లో లైసెన్స్ దారులు మాత్రమే వ్యాపార లావాదేవీలు నిర్వహించాలని, సంబంధం లేని వారు వ్యాపారం చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గ్లోబల్ సమ్మిట్‌కు అంతర్జాతీయ స్థాయి ఏర్పాట్లు

### - స్వయంగా పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్’ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ సదస్సు వేదికను ఆయన సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. సదస్సు ఏర్పాట్లు అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని, ఏ లోటూ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సదస్సుకు వివిధ దేశాల రాయబారులు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతినిధులు హాజరవుతున్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లు అత్యంత కట్టుదిట్టంగా ఉండాలని, పాసులు లేనివారిని ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించవద్దని సీఎం సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం విశాలమైన ఏర్పాట్లు చేయాలని పోలీసులకు దిశానిర్దేశం చేశారు. భద్రతా సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు కూడా తగిన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ సదస్సును ఓ పండుగలా నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రభుత్వ విజయాలను ప్రదర్శించేందుకు ఫ్యూచర్ సిటీలో భారీ వేదికను ఏర్పాటు చేయాలన్నారు. సదస్సు మొదటి రోజు (డిసెంబర్ 8న) ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తామని, రెండో రోజు (డిసెంబర్ 9న) తెలంగాణ భవిష్యత్ ప్రణాళికలతో కూడిన ‘తెలంగాణ రైజింగ్ 2047’ విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేస్తామని తెలిపారు. ఈ సదస్సు ద్వారా ప్రపంచ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఆ దిశగా ఈ సదస్సు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు.

## యోగి ఆదిత్యనాథ్ ను కలిసిన నందమూరి బాలకృష్ణ

### - అఖండ-2 ప్రమోషన్లతో బాలయ్య బిజీ



లక్నో (ప్రశ్న న్యూస్) ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో సమావేశమయ్యారు. లక్నోలోని సీఎం ఆదిత్యనాథ్ నివాసంలో ఆదివారం ఈ భేటీ జరిగింది. ఇది మర్యాదపూర్వక సమావేశమే అయినప్పటికీ, తన రాబోయే చిత్రం ‘అఖండ 2’ ప్రమోషన్లలో భాగంగానే బాలకృష్ణ చిత్ర బృందంతో కలిసి ఆయన్ను కలిసినట్లు స్పష్టమవుతోంది. ఈ సమావేశానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 2021లో సంచలన విజయం సాధించిన ‘అఖండ’కు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాకు బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న 3డీ, ఐమ్యాక్స్ ఫార్మాట్లలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దాదాపు రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ యాక్షన్ డ్రామా చిత్రంలో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేయనుండగా, ఆయన సరసన సంయుక్త మేనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆది పినిశెట్టి, ఎస్.జె. సూర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమన్ మరోసారి తన సంగీతంతో అంచనాలను పెంచుతున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన విశేషాలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల విడుదలైన ట్రైలర్ కు ఆడియన్స్ నుంచి సూపర్ రెస్పాన్స్ వస్తోంది.

# కొంతమంది పోలీసుల తీరు మారదా.?

- ఫ్రెండ్లీ పోలీస్ ఎక్కడ.? మాటల వరకే ఫ్రెండ్లీ పోలీస్
- మహిళా జర్నలిస్టుపై దురుసుగా ప్రవర్తించిన సిసిఎస్ పోలీస్ ల పై చర్యలు ఏవి.?
- పోలీసు ఉన్నతాధికారులు కిందిస్థాయి సిబ్బందికి ప్రవర్తనతో నడుచుకోవాలని చెప్పినా, మార్పు రాదా
- పోలీసులంటే ప్రజలను భయపెట్టాలా, బెదిరించాలా, దౌర్జన్యం చేయాలా
- సమస్య చెప్పుకొని కి వచ్చిన మహిళా జర్నలిస్టులపై ఇంత దౌర్జన్యమా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలతో పోలీసులు మమేకం కావాలన్న పోలీసుల తీరు మారదా
- మహిళా జర్నలిస్ట్ పై దాడిని ఖండించిన తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం



**హైదరాబాద్( ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఫ్రెండ్లీ పోలీస్ పేరుతో పోలీసులు ప్రజలతో మమేకమై వారిని గౌరవించాలని పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదుదారులు వచ్చినా వారితో మర్యాదగా నడుచుకోవాలని వారిని కూడా సార్ అని సంబోధించాలని గత ప్రభుత్వంలో మాజీ డిజిపిలు, మంత్రులు, పోలీస్ ఉన్నతాధికారులకు, సిబ్బందికి తెలిపారు. ప్రస్తుతం ఫ్రెండ్లీ పోలీసు కు అర్థం లేకుండా పోతుందని పోలీసులు అంటే భయపెట్టే వారని ప్రజలకు తెలియాలని తమ అహంకారమైన మాటలతో పోలీస్ స్టేషన్ కి ఎవరు వచ్చినా భయపెట్టే ధోరణితో మాట్లాడుతారని అలా మాట్లాడకపోతే సామాన్యులు తమ మాటకు విలువ ఇవ్వరని పోలీసులంటే ప్రజలకు భయం ఉండాలని పోలీసులు ఇష్టం వచ్చినట్టు పదజాలను ఉపయోగిస్తారని స్త్రీలు పురుషులైన తేడా లేకుండా ఎవరినైనా పోలీస్ స్టేషన్లో వారికి వచ్చినట్టు మాట్లాడతారని అదే సంఘటన హైదరాబాద్ లో మహిళా జర్నలిస్టు ఫిర్యాదు కొరకు సిసిఎస్ పోలీస్ స్టేషన్కు వస్తే అవమానపరిచారని దౌర్జన్యం చేసి ఫోను లాక్కోవడానికి ప్రయత్నించారని మహిళా జర్నలిస్టును కానిస్టేబుల్ అవమానపరచడం, దౌర్జన్యం చేయడం దారుణమని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుంది.

### క్రింది స్థాయి అధికారులు, సిబ్బంది తీరు మార్చుకోవాలి

పోలీసుల పనితీరును వారి ప్రవర్తనను మార్చుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే తెలిపిన కొంతమంది పోలీసులు ఎక్కడ తమ ప్రవర్తనను మార్చుకోవటం లేదని పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి సామాన్య ప్రజలు వెళితే భయభ్రాంతులకు గురి చేస్తూ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని సార్ అని సామాన్యులు కానిస్టేబుల్ ఎస్సై ఉన్నతాధికారులను సంబోధిస్తే ఏమిరా ఎవడివిరా అనే మాటలతో పాటు కొంతమంది బూతు భాషను వాడుతున్నారని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అలాంటి వ్యవస్థ మారాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే పోలీస్ ఉన్నతాధికారులకు తెలియజేస్తున్న కిందిస్థాయి అధికారులు, సిబ్బంది మాత్రం విచక్షణను మరిచిపోయి తమ పోలీస్ స్టేషన్లో తామే చెప్పింది వేదం, మేము రాసిందే చట్టం అన్నట్టుగా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని పోలీస్ వ్యవస్థ పనితీరును కొంతమంది పోలీసులు భ్రష్టు పట్టిస్తున్నారని అలాంటి వారిపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని శాశ్వత ఉద్యోగం నుండి తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం పోలీస్ ఉన్నతాధికారులను కోరుతున్నారు. మహిళా జర్నలిస్టుపై సిసిఎస్ పోలీస్ లు చేసిన దౌర్జన్యం పై డిజిపి స్పందించి వెంటనే వారిని ఉద్యోగం నుండి తొలగించాలని తెలంగాణ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది.
కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇలా సామాన్య ప్రజలపై జర్నలిస్టులపై కొంతమంది పోలీసుల తీరు అత్యంత దారుణంగా ఉందన్నారు.జర్నలిస్టులు పోలీసులు సమాజానికి ఉపయోగపడే వారదులు గా పనిచేస్తున్నారని అలాంటి జర్నలిస్టుల పై పోలీసులు ఇష్టానుసారంగా మాట్లాడడం అక్రమ కేసులు పెట్టడం, జర్నలిస్టులు అంటే చిన్న చూపు చూడడం ఇది ఎక్కడి సాంప్రదాయమని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ప్రశ్నిస్తుంది.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ప్రజలతో మమేకం కానీ పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇక సాధారణ పోలీస్ స్టేషన్లలో పరిస్థితి ఇంక దారుణంగా ఉందని రిపోర్టర్ల పై అనేక అక్రమ కేసులు పెడుతున్నారని ప్రాథమిక విచారణ జరపకుండా ఎలాంటి సాక్షాదారులు లేకుండా కేవలం ఎక్స్టార్షన్ పేరుతో అక్రమ కేసులు పెట్టడం తెలంగాణ పోలీసులకు సర్వసాధారణంగా మారింది. జర్నలిస్టులపై కక్ష సాధింపులకు కొంతమంది పోలీసులు పనికట్టుకొని ఇలా చేస్తున్నారని రాజకీయ నాయకుల చెప్పు చేతల్లో ఉన్న కొంతమంది పోలీసులు అక్రమ కేసులు పెట్టడం పై పూర్తిస్థాయిలో విచారణ జరిపి అక్రమ కేసు పెట్టిన పోలీసులపై శాఖ పరమైన చర్యలతో పాటు ఉద్యోగం నుంచి తొలగించాలని తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తుంది. దీనిపై వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిజిపి స్పందించాలని కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588